www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 09 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 279 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు.... గోదాములు

- గురుకులాలకు మహిళా సంఘాల నుంచి పౌష్టికాహారం సరఫరా
- కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా మహిళా సంఘాలను తీర్చిదిద్దుతాం..
- మహిళా సంఘాల బలోపేతంతోనే 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- ఇందిరమ్మ శక్తి.. ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకుంటా...
- పంట ఎండినా.. ప్రమాదాలు జరిగినా పైశాచిక ఆనందం పొందుతున్న బీఆర్ఎస్ నేతలు
- ఇందిరా మహిళా శక్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇందిరా మహిళా శక్తి పాలసీ ఆవిష్కరణ





హైదరాబాద్ వెలుతురు మార్చి 08: రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం, తాను తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఐకేపీ కేంద్రాల్లో మహిళా సంఘాల కొనుగోలు చేసే వడ్లను ఆ గోదాముల్లో నిల్వ చేయడంతో పాటు మిల్లింగ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పచెబుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఐకేపీ కేంద్రాల నుంచి వడ్లు తీసకుంటున్న కొందరు మిల్లర్లు పందికొక్కుల్లా వాటిని కాజేస్తున్నారని, వాటిని తిరిగి ఇవ్వడం లేదని, లెక్కలు చెప్పడం లేదని సీఎం విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రతి మండలంలో రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణం మహిళా సంఘాలు చేపట్టేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వమే స్థలం ఇవ్వడంతో పాటు రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణాలకు అవసరమైన రుణాలు ఇప్పిస్తుందని సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తమపై కాళ్ల నిలబడినప్పుడే

2 లో..



## అరుణమ్మ కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:** మహబూబ్ నగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మకి తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదర్శవంతమైన మహిళ గా, పరిణితి చెందిన రాజకీయ నాయకురాలిగా, విజయవంతమైన నేత గా అరుణమ్మ ప్రస్థానం అందరికీ స్ఫూర్తి దాయకం అని అన్నారు. అరుణమ్మ లో ధైర్యం, తెగువ, పోరాట పటిమ ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకుని తమ జీవితాల్లో విజయవంతం కావాలి అని ఆయన ఆకాంక్షించారు.

## 5 వందల కోట్ల తో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణం

- సీఎం రేవంత్ రెడ్డి



2 లో..

## రన్ ఫర్ యాక్షన్ - 2025 కార్య క్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

- కార్యక్రమంలో పాల్గొన్న సీపీ ఆనంద్ తో పాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం నాడు పీపుల్స్ ప్లాజా నుంచి రన్ నిర్వహణ కార్యక్రమంను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క జెండా ఊపి ప్రారంభించిన ఈ పరుగు పోటీల్లో 5K, 2K రన్ విభాగాల్లో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలకు

2 లో..

## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

- అఖిలపక్ష భేటీలో డిప్యూటి సిఎం భట్టి పిలుపు



**హైదరాబాద్,మార్చి8( వెలుతురు):** రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ది

2 లో..

## ట్రోల్ రాయుళ్ల ..తోలు తీస్తాం

- చేతిలో ఫోనుంది కదాని హద్దు మీరొద్దు
- మహిళా కమిషన్ సీరియస్ వార్నింగ్
- తనపై దుష్ప్రచారంపై కమిషన్‌కు సింగర్ కల్పన ఫిర్యాదు

2 లో..



**హైదరాబాద్,మార్చి8( వెలుతురు):** ట్రోల్ రాయుళ్ళకు మహిళా కమిషన్ సిరియస్ వార్నింగ్ ఇచ్చింది.. చేతి లో ఫోన్ ఉందని ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెట్టితే కఠిన చర్యలు ఉంటాయని మహిళా కమిషన్



## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

- సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్
- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

2 లో..

**గాంధీనగర్,మార్చి8( వెలుతురు):** గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో



## మీ ఆహ్వానాన్ని మన్నించలేక పోతున్నాం

- ముందస్తు కార్యక్రమాలతో అఖిలపక్షానికి రాలేం
- డిప్యూటి సిఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ

2 లో..

**హైదరాబాద్,మార్చి 8( వెలుతురు):** డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం)

## సానుకూల దృక్పథం.. మితాహారం

- నిరంతరంగా పనిలో నిమగ్నం కావడం
- ఇవే తన ఆరోగ్య రహస్యాలు..చంద్రబాబు



**ఒంగోలు,మార్చి8( వెలుతురు):** ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా,ప్రశాంతంగా ఎలా ఉండగలుగుతున్నా నంటే... అందుకు పాజిటివ్ దృక్పథం అని సిఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఓ వైద్య విద్యార్థిని అడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర సమాధానమిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్ధవీడుకు చెందిన వైద్య విద్యార్థిని తరణి.. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రశ్నలు వేశారు. దీంతో సీఎం తన ఆరోగ్య సూత్రాలను వివరించారు. 'నిద్ర లేచిన దగ్గర

2 లో..

# హైదరాబాద్ వేదికగా ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0

*సదస్సులో భాగంగా కీలక కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, సహాయమంత్రి ఎస్.పి.ఎస్. బఘేల్*



**వెలుతురు 08 మార్చి, హైదరాబాద్:** మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎఫ్ఎహెహెచ్ & డీ) ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణాలోని హైదరాబాద్‌లో వేదికగా మత్స్య రంగ అంకురసంస్థల సదస్సు 2.0ను నిర్వహించింది. మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, ఆ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.ఎస్. బఘేల్, నీతి ఆయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేశ్ చంద్‌లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మత్స్య రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం మత్స్య శాఖ ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తయారీ, అనుబంధ రంగాల్లో అంకుర సంస్థలకు ఊతమిచ్చే లక్ష్యంతో ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను ప్రారంభించారు. మత్స్య, ఆక్వా రంగంలో వినూత్న అంకుర సంస్థలను గుర్తించి, వాటికి అవసరమైన మద్దతునిస్తూ వాటిని ప్రోత్సహించడం, అలాగే వ్యవస్థాపకతను, సాంకేతిక పురోగతిని పెంపొందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0లో విజేతలుగా నిలిచే 10 అంకుర సంస్థలకు రూ. 1 కోటి నిధులను సమకూర్చడం ద్వారా మద్దతునందించనున్నారు. విజేతగా నిలిచే ప్రతి ప్రతిపాదన కోసం ఐసీఎఆర్, ఎన్ఎఫ్‌డీబీ లేదా మత్స్య శాఖ ఆధ్వర్యంలోని ఇతర అనుబంధ సంస్థల నుంచి నిర్మాణాత్మక ఇంక్యుబేషన్ మద్దతు అందించనున్నారు. అంకుర సంస్థలకు మార్గదర్శకం చేస్తూ, వాటి సామర్థ్యాన్ని



పెంపొందించే కార్యక్రమాలను అందించడం, వాటి ఉత్పత్తులు, సేవలను తగిన నాణ్యతో సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం వారికి తయారీ రంగంలో మౌలిక సదుపాయాలను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడంలో ఈ ఇంక్యుబేటర్స్ కీలక పాత్ర పోషిస్తాయి.

2 లో..

## ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషించే అంకురసంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

- కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్
- మత్స్యరంగ వృద్ధి కోసం ఎన్ఎఫ్‌డీపీ మొబైల్ యాప్ ఆవిష్కరణ
- సులభ వినియోగం కోసం గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులోకి వచ్చిన యాప్
- మత్స్య, ఆక్వారంగాల అభివృద్ధి కోసం రూ.1కోటి నిధులతో ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి
- రూ.33.46కోట్ల విలువైన 8 ఫిషరీస్ అంకురసంస్థలకు పీఎమ్ఎమ్ఎస్‌వై అనుమతులు

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు.... గోదాములు

(మొదటి పేజీ తరువాయి..)

## 5 వందల కోట్ల తో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణం





( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 8:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయానికి 5 వందల కోట్ల నిధులతో నూతన భవనాలతో పాటు చారిత్రక భవంతిలోని దర్బార్ హాలు పునరుద్ధరణ పనులకు శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.దొరల గడీలను గడగడలాడించి తెలంగాణ పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ పేరును మహిళా యూనివర్సిటీకి పెట్టుకోవడం చరిత్రకే ఘన కీర్తి అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మహిళలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకా లన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక వందనాలు తెలియజేశారు.

## ట్రోల్ రాయుళ్ల ..తోలు తీస్తాం

ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. 'మహిళను వెన్నంటూ ప్రోత్సాహించాలి.. తప్పొ..తప్పు గా వ్యవహరించవద్దు.. మీ ఇంట్లో ఆడవారిలానే.. బయట మహిళను గౌరవించండి.. సోషల్ మీడియాలో మహిళపై అసభ్యకర పోస్ట లపై ఫోకస్ పెట్టాము.. నేను ఛార్జ్ తీసుకున్న వారనికే కొన్ని గైడ్ లైన్స్ ఇచ్చాము.. కానీ వాటిని పాటించడం లేదు.. మహిళలపై ట్రోలింగ్ చేస్తున్న సోషల్ మీడియా వారిపై చర్యలు తీసుకుంటాము.. మహిళ రక్షణ కోసం రానున్న రోజుల్లో పటిష్టమైన చట్టాలు రాబోతున్నాయి.. సోషల్ మీడియా ఎ÷–లాట్ ఫామ్‌లు.. శృతి మించితే చర్యలు తప్పవు.. విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి బయట పడాలి..' అని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు. ర్యాంకుల వేటలో ప్రాణాలు తీసుకోవద్దని.. కుటుంబ సభ్యులు సహకరిస్తేనే మహిళలు మరింతగా రాణిస్తారని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద చెప్పారు. 'మహిళ కమిషన్ తరపున మహిళలను ఎలా గౌరవించాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు చేపడతాము.. హాస్టళ్లలో యువతుల ఆత్మహత్యలు, వసతులు, స్పై కెమెరాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాము.. మహిళ కమిషన్ మాత్రమే కాదు అందరూ హాస్టళ్ల వ్యవహారంలో బాధ్యతాయుతంగా ఉండాలి.. మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న ఏ సమయంలో నైనా కమిషన్ కు కాల్ చేస్తే స్పందిస్తాము.. ఈ ఏడు నెలల కాలంలో లివింగ్ రిలేషన్ సంబంధించిన కేసులు ఎక్కువగా కమిషన్ దృష్టికి వస్తున్నాయి.. డొమెస్టిక్ వయిలెన్స్ కేసులు ఎక్కువ వస్తున్నాయి..' అని ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద తెలిపారు. ఇదిలావుంటే మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారదను సింగర్ కల్పన కలిసారు.. తాను నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య యత్నం చేసుకున్నానంటూ.. కొన్ని యూట్యూబ్ ఛానల్‌లు తన ప్రైవేట్ వీడియోలతో ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదు చేసారు. వారిపై చర్యలు తీసుకోవాలని కల్పన డిమాండ్ చేసారు. అధిక మోతాదులో నిద్ర మాత్రలు వేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిన గాయని కల్పన కోలుకున్న విషయం తెలిసిందే. తన భర్తపై మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని దాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేస్తూ ఓ వీడియో విడుదల చేసింది. ఒత్తిడి కారణంగా నిద్ర పట్టలేదని అందుకే టా÷–లబెట్స్ వేసుకున్నట్లు తెలిపింది. 'మీడియాలో మా కుటుంబంపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. దాని గురించి అందరికీ వివరణ ఇవ్వాలనుకుంటున్నా. నేను నా భర్త, కుమార్తె సంతోషంగా జీవిస్తున్నాం. నేను 45 సంవత్సరాల వయసులో పీహెచ్‌డీ, ఎల్‌ఎల్‌బీ చేస్తున్నాను. నా భర్త సహకారం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. ఆయనతో నాకు ఎలాంటి మనస్పర్థలు లేవు. మా కుటుంబం చాలా అన్యోన్యం గా ఉంది. వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదు. దానికోసం చికిత్స తీసుకుంటున్నాను. వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ లో టా÷–లబెట్స్ ఓవర్ డోస్ తీసుకున్నాను. అందువల్లే స్పృహ తప్పి పడిపోయాను. నా భర్త సరైన సమయంలో స్పందించడం, కాలనీవాసుల, పోలీసుల సహాయం వల్ల నేను మీ ముందు ఉన్నాను. త్వరలోనే మళ్లీ నా పాటలతో మిమ్మల్ని అలరిస్తాను. ఆయన సహకారం వల్లే నచ్చిన రంగాల్లో రాణిస్తున్నాను. నా జీవితానికి బెస్ట్ గిఫ్ట్ నా భర్త. నా ఆరోగ్యం గురించి వాకబు చేసిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు' అంటూ వీడియో విడుదల చేసింది.

## రన్ ఫర్ యాక్షన్ - 2025 కార్య క్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

శారీరక ,మానసిక శక్తి ఇచ్చేలా రన్ నిర్వహణ అభినందనీయమన్నారు, సమానత్వం మహిళా దినోత్సవం ఉద్దేశం అని ఆమె తెలిపారు, మహిళా రక్షణ కోసం రాష్ట్రంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి సీతక్క తెలిపారు, మాదకద్రవ్యాలకు సమాజం దూరంగా ఉండాలని, ప్రతి మగవాడు, ప్రతి మహిళను గౌరవించాలని ఆమె కోరారు, ఈ కార్య క్రమంలో పాల్గొన్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఉమెన్ ఆఫ్ స్ట్రగుల్ అందరికీ ఆదర్శం అన్నారు, అలాగే కమిషనరేట్ పరిధిలో 8 మంది మహిళా డీసీపీలు విధులు నిర్వహిస్తున్నారని ఇది చాలా గర్వకారణం అన్నారు, పోలీస్ శాఖలో 18 వేల మంది పోలీసుల్లో 30% మహిళలు ఉన్నారని సీవీ ఆనంద్ తెలిపారు , అలాగే మహిళా SHO ల నియామకం మహిళా ప్రోగ్రెస్‌కు నిదర్శనం అని చెప్పారు,మహిళల భద్రత, సాధికారత కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని సీవీ ఆనంద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా పోలీస్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు,

## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అ÷–జడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క. అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .



తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాల కాలేజీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం మహిళా సంఘాల నుంచి సరఫరా చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సెర్ప్ సీఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### తొలగిన చంద్ర గ్రహణం.. సంఘాలకు వెలుగు..

తెలంగాణలో మహిళా సంఘాలకు, ఆడ బిడ్డలకు చంద్ర గ్రహణం తొలగిందని, స్వయం సహాయక సంఘాల మహిళలు మండల కేంద్రాలకు వెళ్లే అవకాశం లేకుండా నాడు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఆడ బిడ్డలు నిర్ణయం తీసుకొని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆశీర్వదించడంతో 15 నెలల క్రితం ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం అన్నారు. ఇప్పుడు ఆడ బిడ్డలు తలెత్తుకొని వెలుగు, స్వేచ్ఛను చూస్తున్నారన్నారు. పదేళ్ల నాటి పాలనను ఏడాది తమ పాలనను మహిళలు స్వయంగా చూస్తున్నారని సీఎం తెలిపారు. మంత్రులు, అధికారులను సమన్వయం చేసి సంఘాలను బలోపేతం చేయాలని తాము నిర్ణయించామని, సంఘాలు బలోపేతమైనప్పుడే తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

### సోలార్ విద్యుత్ ఒప్పందాలు.. ఆర్టీసీ బస్సులు..

ఐకేపీ సెంటర్లు నిర్వహించే మహిళలకు గతంలో డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియదని, తాము వెంటనే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను సంఘాలకే అప్పగించామని, గతంలో జత బట్టలు కుడితే రూ.25 ఇస్తే తాము దానిని రూ.75కు పెంచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి సమావేశాలకు భవనాలు ఉండాలని నిర్ణయించి ప్రతి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంఘం భవనానికి అనుమతించి ప్రతి భవనానికి రూ.25 కోట్లు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. అదానీ, అంబానీలు మాత్రమే నిర్వహించే సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాల చెంతకు చేర్చామని సీఎం అన్నారు. మహిళా సంఘాలు 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్వహించి విద్యుత్ శాఖకు అమ్మేలా చేశామన్నారు. సోలార్ విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నామంటే అందుకు తమకు ఆడ బిడ్డలపై తమకు ఉన్న నమ్మకమే కారణమన్నారు. కేసీఆర్ బంధువులు, పెట్టుబడిదారులకే పరిమితమైన ఆర్టీసీ బస్సుల లీజులను మా బంధువులుగా భావించే సంఘాల్లోని మహిళలకు తాము అప్పగించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా సంఘాలు ఆర్టీసీకి 1000 బస్సులు లీజుకు ఇస్తున్నాయని, ఇవ్వాళే 150 ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీకి సంఘాలు అందజేశాయని సీఎం వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌తో మహిళా సంఘాలు పోటీపడేలా హైటెక్ సిటీ పక్కన ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ సంస్థల పక్కన మహిళా సంఘాలకు 150 షాపులు కేటాయించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అక్కడ సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయిస్తూ కార్పొరేట్ సంస్థలతో పోటీపడాలని, తాము అన్ని విధాలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి అభయమిచ్చారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాలు ఉత్పత్తులకు పన్నుల మినహాయింపుతో పాటు



ముడి సరకు కొనుగోలుకు అవసరమైన రుణాలు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ తొలి అయిదేళ్ల తన మంత్రివర్గంలో మహిళలను తీసుకోలేదని, ఈ రోజు మంత్రులుగా ఉన్న కొండా సురేఖ, సీతక్క మహిళల తరఫున నిలబడి కొట్లాడుతున్నారని, మహిళాల పక్షాన మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

### రేవంతన్నగా బాధ్యత తీసుకుంటున్న....

మహిళలు పరిపాలనలో భాగస్వాముల కావాలని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకువచ్చారని, మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని సోనియా గాంధీ మహిళా రిజర్వేషన్లకు ఆమోదం తెలిపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సంఘాల్లోని మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటే వారికి సీట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆడ బిడ్డల సంక్షేమమే ఎజెండాగా మొదటి సంవత్సరంలోనే రూ.21 వేల కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇచ్చి మహిళలు తలెత్తుకునేలా చేశామని సీఎం తెలిపారు. ప్రస్తుతం మహిళా సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని, వారి సంఖ్యను కోటికి పెంచేందుకు వీలుగా సంఘాల్లో చేరే మహిళల వయస్సును 18 నుంచి 15 ఏళ్లకు తగ్గించడంతో పాటు 60 ఏళ్లకుపైన ఉన్నవారిని తీసుకుంటామని సీఎం వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సీఎం స్పష్టం చేశారు. మొదటి తరం ఇందిరమ్మను అమ్మ అని పిలిచారని, రెండో తరం ఎన్టీఆర్‌ను అన్నను చేశారని.. ఇప్పుడు రేవంతన్నగా మీరంతా తనను పిలుస్తున్నారని సీఎం అన్నారు. తనను కుటుంబ సభ్యునిగా భావిస్తున్నారని, అన్న అంటే ఆ కుటుంబాల బాధ్యతను తీసుకోవడమేనని సీఎం భావోద్వేగంతో అన్నారు. ఇది పేగు బంధానికి అతీతమైందని, ఆడ బిడ్డల ఆశీర్వాదంతోనే తాను ఈ రోజు మీ ముందు నిలబడగలిగానని, ఈరోజు తాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలబడి మాట్లాడుతున్నానంటే అందుకు ఆడబిడ్డల ఆశీర్వాదమే కారణమని సీఎం అన్నారు. ఇందిరమ్మ శక్తి... ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకొని కోటి మందిని అభివృద్ధిని పథంలోకి తీసుకెళతానని సీఎం తెలిపారు.

### పైశాచిక ఆనందం ఎందుకు...

ఎస్సెల్బీసీ టన్నెల్ కూలినా, రోడ్డుపై ప్రమాదం జరిగి మనుషులు చనిపోయినా.. ఎండలతో పంటలు ఎండినా బీఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని. సంబురాలు చేసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వారికి పది నెలల పాలనపై ఏడుపు ఎందుకని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పదేళ్లు పాలనలో ఉన్న వారు తమ అనుభవాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని, సూచనలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పైశాచిక ఆనందం ఉన్నోళ్లు బాగుపడిన చరిత్ర ఎక్కడా లేదని, ఏడుపులు ఆపి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కుల గణనలో పాల్గొనాలని సూచించారు. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేసే దాకా తమ ప్రభుత్వం విశ్రమించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సభ అనంతరం రూ.22, 793 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును, బీమా, ప్రమాద బీమా పథకాలకు సంబంధించిన రూ.44.80 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు అందజేశారు. పాటల రచయిత చరణ్ కౌశిక్, గాయని మధుప్రియ తదితరులను ముఖ్యమంత్రి సత్కరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్స్ కు వర్చువల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళాశక్తి మిషన్–2025 పాలసీని ఆవిష్కరించారు. ఇందిరా మహిళా శక్తి సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్న వస్తువులు, వాటి మార్కెటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారిణి, మహిళా జర్నలిస్ట్ జలజ, తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల రచించిన పాటలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వేదికగా ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0

మత్స్య రంగ అంకురసంస్థల సదస్సు 2.0లో భాగంగా పీఎమ్–ఎమ్‌కేఎస్‌ఎస్‌వై ప్రయోజనాలను విస్తరించే లక్ష్యంతో ఎన్‌ఎఫ్‌డీపీ మొబైల్ యాప్‌ను మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రారంభించారు. ఆ శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.ఎస్. బఘెల్, నీతి ఆయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేశ్ చంద్. ఇతర ప్రతినిధులు, సదస్సులో పాల్గొంటున్న అంకుర సంస్థలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఎన్‌ఎఫ్‌డీపీ మొబైల్ యాప్ ఇప్పుడు గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. వినియోగదారులు ముఖ్యంగా అంకుర సంస్థలు వివిధ విభాగాలను గురించి తెలుసుకోవడానికి, పథకం ప్రయోజనాలను పొందడానికి ఈ యాప్ సులభమైన ఇంటర్‌ఫేస్‌ను అందిస్తుంది. ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి సహ–యోజన (పీఎం–ఎంకేఎస్‌ఎస్‌వై) పథకం కింద రూపొందించిన ఎన్‌ఎఫ్‌డీపీ యాప్ మత్స్యకారులు, ఆక్వా రైతులు, విక్రేతలు, ప్రాసెసర్ల కోసం డిజిటల్ వర్క్–ఐడెంటిటీస్‌ను రూపొందించే వేదికగా పనిచేస్తుంది. ఇది అధికారిక ఆర్థిక, సంక్షేమ రంగాల ఏకీకరణ సజావుగా జరిగేందుకు వీలు కల్పిస్తుంది. వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందుటను ఈ మొబైల్ అప్లికేషన్ సులభతరం చేస్తుంది, బహుళ విభాగాలను గురించి తెలుసుకోవడానికి, పథకం ప్రయోజనాలను పొందడానికి వినియోగదారుల హితమైన ఇంటర్‌ఫేస్‌ను ఇది అందిస్తుంది. ఎన్‌ఎఫ్‌డీపీ మొబైల్ డిజిటల్ రిజిస్ట్రేషన్ ను ప్రారంభించి, పీఎం–ఎంకేఎస్‌ఎస్‌వై, ఆర్థిక సాయం, బీమా, శిక్షణా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మత్స్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. స్వయంగా నమోదుచేసుకునే వారి కోసం రూ. 100 ప్రోత్సాహకాన్ని, సీఎస్‌సీ, వీఎల్‌ఈ ద్వారా నమోదు చేసుకునే వారికి రూ. 76 నగదును అందిస్తుంది. డిజిటల్ ఇంటిగ్రేషన్, మెరుగైన ట్రేసెబిలిటీ, మార్కెట్ అనుసంధానాల ద్వారా సహకార సంస్థలను బలోపేతం చేయడం, సంబంధిత వ్యక్తులందరికీ అవకాశాలను విస్తరించడం దీని లక్ష్యం. 19 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లతో, ఈ ప్లాట్‌ఫామ్ మత్స్యకారుల సంఘాలను అధికారిక ఆర్థిక, ప్రభుత్వ వ్యవస్థలతో అనుసంధానిస్తూ వాటికి సాధికారత కల్పిస్తోంది.

### ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషించే అంకురసంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

వెలుతురు 08 మార్చి 2025 పిఐబీ హైదరాబాద్: మత్స్యరంగంలో ఆవిష్కణలు, అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో మత్స్య శాఖ, మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎమ్‌ఓఎఫ్‌ఏహెచ్%డ%డీ) ఆధ్వర్యంలో తెలంగాణలోని హైదరాబాద్ వేదికగా మత్స్యరంగ అంకురసంస్థల సదస్సు 2.0ను నిర్వహించారు. మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎమ్‌ఓఎఫ్‌ఏహెచ్&డీ) మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్, ఆ శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.ఎస్. బాఘేల్, భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేశ్ చంద్, హర్యానా మత్స్య శాఖా మంత్రి శ్యామ్ సింగ్ రాణా, భారత ప్రభుత్వ మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ అభిలక్ష్ లిఖీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పీఎమ్–ఎమ్‌కేఎస్‌ఎస్‌వై ఆధ్వర్యంలో రూపొందించిన నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ (ఎన్‌ఎఫ్‌డీపీ) మొబైల్ అప్లికేషన్‌ను ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ కేంద్రమంత్రి రాజీవ్ సింగ్ ఆవిష్కరించారు. ప్రస్తుతం గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న ఈ యాప్, అంకురసంస్థలు వివిధ విభాగాలను వినియోగించడానికి అలాగే పథకం ప్రయోజనాలను పొందడానికి అనుకూలంగా ఉండే ఇంటర్‌ఫేస్‌ను అందిస్తుంది. అలాగే, ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను కూడా ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఆవిష్కరించారు, మత్స్యరంగం, దాని అనుబంధ రంగాల్లో సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి కేటాయించిన ?1 కోటి నిధులతో దీనిని ఏర్పాటు చేశారు. విజేతలైన పది అంకురసంస్థలకు మత్స్య, ఆక్వా రంగాల్లో ఉత్పత్తి, సామర్థ్యం, సుస్థిరతను పెంపొందించే వినూత్న పరిష్కారాలు అభివృద్ధి చేయడం కోసం ఆర్థిక ప్రోత్సాహకాలు, ఇంక్యుబేషన్ మద్దతు అందించనున్నారు.

## మీ ఆహ్వానాన్ని మన్నించడలేక పోతున్నాం


ప్రజాభవన్‌లో జరిగే అఖిలపక్ష సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి పంపిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు. ఇప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాలతో ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే తెలంగాణ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ కట్టుబడి ఉందని.. చిత్తశుద్ధి, అంకితభావంతో తెలంగాణ అభివృద్ధికి తాము కృషి చేస్తూనే ఉంటామని లేఖలో కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని ఇప్పటికే బీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## మహిళా కానిస్టేబుల్‌కు సీమంతం

- **ఆశ్చర్యానికి గురిచేసిన హోంమంత్రి అనిత**

**విజయనగరం,మార్చి8( వెలుతురు):**

ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఓ మహిళా కానిస్టేబుల్‌ను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనిత.. విశాఖ జిల్లాలోని మహిళా కానిస్టేబుల్ రేవతి ఇంటికి వెళ్లారు. కానిస్టేబుల్ రేవతి, ఆమె కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం రేవతికి ఘనంగా దగ్గరుండి సీమంతం చేశారు. దీంతో రేవతి భావోద్వేగానికి గురయ్యారు. మంత్రి వంగలపూడి అనిత అనుకోని అతిథిలా ఓ మహిళా హోంగార్డు ఇంటికి వెళ్లారు. విజయనగరం జిల్లా పోలీసు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న సీనియర్ మహిళా




హోంగార్డు ప్రమీల ఇంటికి వెళ్లి.. ఆమెకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రమీల, ఆమె కుటుంబసభ్యులతో కాసేపు ముచ్చటించిన హోంమంత్రి అనిత.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా హోంగార్డుకు చీర, పండ్లు అందజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఉన్నారు.

## సానుకూల దృక్పథం.. మితాహారం

నుంచి పడుకొనే వరకూ పనిలోనే ఉంటాను. మీ కన్నా చురుగ్గా, కొంత మంది యువకుల కన్నా ముందు చూపుతో ఉంటా. ప్రజలకు మంచి చేయాలనే స్వార్థం ఉంది. ఆ మంచి పేరు దక్కించుకోవాలని నిరంతరం ఆలోచిస్తా. అందువల్ల ఎప్పుడూ పాజిటివ్ ఆలోచనలతోనే ఉంటా. మన నాలుకే మన శత్రువు. మిఠాయిలు చూస్తే తినాలనిపిస్తుంది.. అలా నియంత్రణ కోల్పోతే మధుమేహం వస్తుంది. అక్కడితో ఆగదు మరికొన్ని వ్యాధులు వస్తాయి. అందువల్ల ఆహారాన్ని మితంగా తీసుకోవాలి. చాలా వరకు మందులకు అలవాటు పడకూడదు. ఒకసారి శరీరం మందులకు అలవాటు పడితే డోస్ పెంచుకుంటూ పోవాల్సిందే. దాని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశముంది. మన ఆరోగ్యం పట్ల నిత్యం పర్యవేక్షణ ఉండాలి. నేను ఓ ఉంగరాన్ని ధరిస్తా. ఇది ఎలక్ట్రానిక్ డివైజ్.. నా ఆరోగ్య సమాచారాన్ని పర్యవేక్షిస్తుంది. ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నానని చంద్రబాబు వివరించారు. 'గతంలో అధిక సంతానం వద్దని తానే చెప్పాను. దేశం కోసం అలా చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పిల్లలను కనాలని చెబుతున్నాను. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉన్నాయి. ఇకపై ఎంత మంది పిల్లలకైనా ప్రసూతి సెలవులు ఇస్తాం. వీటితోపాటు ఇతర ప్రయోజనాలనూ కల్పిస్తాం. ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటాం' అని సీఎం తెలిపారు.

# కరీంనగర్ నుంచి నిత్యం తిరుపతికి రైలు సర్వీసును ఏర్పాటు చేయాలి

● కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాసిన మంత్రి ప్రభాకర్



PONNAM PRABHAKAR
M.A. LLB.
Minister for Transport, BC Welfare
Government of Telangana

Lr.No.325/M(T&BCW)/2025, Date:08.03.2025

Respected Sir,

I am writing to you on behalf of the citizens of Karimnagar district in Telangana, to request the introduction of a **daily train service from Karimnagar to Tirupati** and **Tirupathi to Karimnagar**.

At present, a train (**KARIMNAGAR TO TIRUPATI** EXPRESS 12762 and **TIRUPATHI TO KARIMNAGAR** EXPRESS 12761) twice in a week is being operated between Karimnagar and Tirupathi. Tirupati, being one of the most important religious destinations in the country, sees a large number of devotees from Karimnagar and surrounding districts visiting the Lord Venkateswara Temple. Additionally, many people travel for educational, business and health-related purposes, making frequent and reliable transportation essential.

However, the lack of direct daily train connectivity causing significant inconvenience to these travellers. Many are compelled to either take long road journeys or travel to Hyderabad to access suitable rail services. A dedicated daily train service would significantly ease this burden, promoting not only religious tourism but also trade and cultural exchange between the two regions.

Considering these factors, I request the Hon'ble Minister for Railways to kindly upgrade the present twice in a week service to **daily train from Karimnagar to Tirupati** and **Tirupathi to Karimnagar**, which would cater to the needs of thousands of passengers and contribute to the economic development of both cities and will be a step toward improving rail connectivity for tier-2 cities like Karimnagar.

With high regards,

Yours sincerely,

(PONNAM PRABHAKAR)

To
Shri Ashwini Vaishnaw Ji,
Hon'ble Union Minister for Railways,
Government of India,

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 8:**

కరీంనగర్ నుండి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుండి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుందనీ ఈ రైలు ను ప్రతి నిత్యం నడపాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు, ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు నోట్ ను విడుదల చేశారు, అలాగే ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు ,స్థానిక ఎంపీ బండి సంజయ్ లకు విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు,తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు ఉత్తర తెలంగాణ నుండి తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలు తొలగించి కరీంనగర్ నుండి తిరుపతి కి నిత్యం రైలు వేయాలని విజ్ఞప్తి చేస్తు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కి లేఖ రాయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, అలాగే నా లేఖ కు స్పందించి రైల్వే శాఖ మంత్రి రైలు ను నిత్యం నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నా అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# తెలంగాణ భవన్ లో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 8:**

హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శనివారం జరిగినఅంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు, ఈ సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ మహిళ నాయకురాలతో కలిసి కవిత ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సత్యవతి రాథోడ్ ,సునీత లక్ష్మారెడ్డి ,గొంగిడి సునీత ,బాణోత్ చంద్రవతి ,తుల ఉమ తదితరులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# ఈటల ను మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేసినప్పుడు తెలియదా బీసీ అని

## - ఎంపీ రఘునందన్ రావు

వెలుతురు, హైదరాబాద్, మార్చి 8:



ఈటెల రాజేందర్ ను మంత్రివర్గం నుండి బీఆర్ ఎస్ ప్రభుత్వం తప్పించినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా కవితమ్మ? అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు, ఆయన మీడియా తో మాట్లాడారు బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఎంఎల్ సి కవితమ్మ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు,నీకు, మీ అయ్యకు, అన్నకు , మీ బావ కు అ నలుగురికీ పదవులు కావాలి !తప్ప బీసీ లకు పదవిలు ఎక్కడ ఇస్తారు మీరు?" అని ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు, ఇప్పుడు కవితమ్మ బీసీ ఉద్యమం పేరు తో మళ్లీ తెలంగాణ లో చిచ్చు పెడుతున్నారని విమర్శించారు,



నరపరాజు రాంచందర్ రావు మాజీ ఏమ్మెల్సీ మొన్న జరిగిన మూడు ఏమ్మెల్సీ నియోజకవర్గాలకు ఇంచార్జ్. మూడిట్లో రెండు ఏమ్మెల్సీ స్థానాలు గెలిచిన సందర్బంగా రాంచందర్ రావు గారిని అభినందిస్తున్న రాష్ట్ష బిజెపి ఇంచార్జ్ సునీల్ బన్సల్, కిషన్ రెడ్డి...

హైదరాబాద్ వెలుతురు మార్చి 08:

# ఎం జీ బీ ఎస్ బస్ స్టేషన్ ను సందర్శించిన రవాణా శాఖ మంత్రి

**మహిళా దినోత్సవం సందర్భంగా ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో పర్యటన అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ ఉద్యోగులను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, హైదారాబాద్ జిల్లా కలెక్టర్ అనుదిప్ దురిషెట్టి**

**అనంతరం ప్రయాణికులతో ముచ్చటించిన మంత్రి పొన్నం**

**ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు**

**ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో మహిళా ప్రయాణికులకు గులాభి పూలు ,స్వీట్లు ఇచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి 8:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకూ 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి తెలిపారు మహిళా ప్రయాణికుల చేసిన ఉచిత ప్రయాణం విలువ 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని ప్రభుత్వం చెల్లించిందన్నారు,మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీ లోకి 600 అద్దె బస్సులు వస్తున్నాయని మహిళలు ఆర్థికంగా వృద్ధి సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో పర్యటించడంలో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మహిళలకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం ఎంజీబీఎస్ బస్ స్టేషన్ నుండి ఫలక్నుమా వరకు మహిళా ప్రయాణికులు,ఆర్టీసీ మహిళా ఉద్యోగులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిన్ననే ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.మంత్రి వెంట కలెక్టర్ అనుదీప్ దురశెట్టి,ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , ఈడి రాజశేఖర్ ,ఆర్ఎం శ్రీలత , ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు, అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన మాతృమూర్తి కి పాదాభివందనం చేసి , మాతృమూర్తి,సతీమణి ని శాలువాలతో సత్కరించారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టం లో ఉన్న మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,వీరత్వము, దీరత్వం ,మాతృత్వం కలిగి భవిష్యత్ అనే అంశానికి మాతృమూర్తి కారణమైన సందర్భంలో మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసినట్లుగా మంత్రి తెలిపారు,తెలంగాణ ప్రభుత్వం పక్షాన మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయనీ మహిళలు అందరూ ప్రభుత్వం తరపున మహిళలకు అందించే అన్ని రకాల మహిళా సాధికారత కార్యక్రమాలనుఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు,








# సంపాదకీయం..

## పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతామంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి **2025**లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. **2023**లో ఈ బిల్లు **106**వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు **33**శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ సంచలనం

### - రెండో అభ్యర్థిగా అడపా సురేందర్?



**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:**

"నేను కొడితే మామూలుగా ఉండదు.. భూకంపం పుట్టాలే" ఇవీ ఇటీవల మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన కామెంట్లు. ప్రజల నోళ్లలో ఏదో నాలుగు రోజులు నానడానికే కేసీఆర్ ఈ కామెంట్లు చేశాడని రాజకీయ పరిశీలకులు భావించారు. కానీ ఇప్పుడు నిజంగానే కేసీఆర్ ఇప్పుడు ఓ పెద్ద మైండ్ గేమ్ కు తెర తీయబోతున్నట్టుగా తెలుస్తోంది. అందుకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలను వేదికగా మార్చుకోబోతున్నట్టుగా ప్రచారం జరుగుతుంది.

తెలంగాణలో ప్రస్తుతం 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రస్తుతం ఉన్న బలాబలాల ప్రకారం కాంగ్రెస్ కు 3, బీఆర్ఎస్ కు 1 దక్కే అవకాశాలు ఉన్నాయి. ఐతే మరో సీటుకు ఎవరు పోటీ పడతారు అన్నది అత్యంత ఆసక్తి రేపుతోంది. బీఆర్ఎస్ కు అధికారికంగా ఉన్న బలం దృష్ట్యా.. కేసీఆర్ గనుక తన పొలిటికల్ స్ట్రాటజీని అమలు చేస్తే మరో సీటు కూడా ఆయన ఖాతాలో పడటమో లేదా తెలంగాణ రాజకీయమే రసవత్తరంగా మారే అవకాశము ఉంది. బీఆర్ఎస్ విప్ గనుక జారీ చేస్తే పార్టీ మారిన ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి ఓటు వేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అదే జరిగితే కాంగ్రెస్ నుంచి గనుక ఇద్దరు ఎమ్మెల్యేలు సపోర్ట్ చేస్తే మరో ఎమ్మెల్సీ సీటు కాంగ్రెస్స్ కు దక్కకుండా చేయడం కేసీఆర్ కు అసాధ్యమేమి కాదు. ఇదే కాదు ఒకవేళ స్వతంత్ర అభ్యర్థిని రంగంలోకి దింపినా కేసీఆర్ పొలిటికల్ పాచిక గట్టిగానే పారుతుంది. దీంతో ఆయన ఆ దిశగా కూడా ఆలోచన చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈ క్రమంలో రెండో అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టాలని దానిపై కేసీఆర్ తీవ్ర కసరత్తు చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. అంతర్గతంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. వివాద రహితుడు, బలహీన వర్గాల "మున్నూరు కాపు" చెందిన తెలంగాణ యువ సేన పార్టీ (since 2004) వ్యవస్థాపక అధ్యక్షుడు అడపా సురేందర్ కు "కాంగ్రెసేతర అభ్యర్థి" (స్వతంత్ర) గా మద్దతు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే అడపా సురేందర్ కేసీఆర్ ను కలిసి కాంగ్రెసేతర అభ్యర్థిగా పోటీ చేసేందుకు మద్దతును అభ్యర్థించారు. తాము కాంగ్రెసేతర అభ్యర్థికి మద్దతు ఇస్తే.. బీజేపీ/ MIM (కాంగ్రెస్ సీట్ కేటాయించకుండా వుంటే) కూడా మద్దతు పొందే నమ్మకం ఉందని, ఇచ్చే పరిస్థితి వస్తుందని కెసిఆర్ అంచనా వేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ " కాంగ్రెసేతర అభ్యర్థి"గా తెలంగాణ యువసేన పార్టీ అధ్యక్షుడు అడపా సురేందర్ అభ్యర్థనను పరిశీలిస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల అడపా సురేందర్ ను ప్రత్యేకంగా ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ కు పిలిపించుకుని కేసీఆర్, ఆయనతో ఈ విషయంపై చర్చించినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ కు చెందిన నేతను పెడితే ఇతర పార్టీల ఎమ్మెల్యేలు సపోర్ట్ చేయడానికి ముందుకు రాకపోవచ్చని, అదే అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని పోటీలో నిలబెడితే కాంగ్రెస్ లో అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేలు, బీజేపీ/MIM కూడా మొగ్గు చూపే అవకాశం ఉంటుందని కేసీఆర్ అంచనా వేస్తున్నారు. దీంతో త్వరలో మరోసారి కలుద్దామని అడపా సురేందర్ కు హామీ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. నిజానికి ప్రస్తుతం ఓటింగ్ కు దూరం ఉండాలనుకున్న బీజేపీ కాంగ్రెస్స్ 4 వ అభ్యర్థి ని గెలిపించే అవకాశం ఇచ్చే బదులు కాంగ్రెసేతర అభ్యర్థికి సపోర్ట్ చేస్తే కాంగ్రెస్కు షాక్ ఇచ్చినట్టే అవుతుందని అంటున్నారు విశ్లేషకులు.

### ఎవరీ అడపా సురేందర్?

నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ అపాయింట్మెంట్ కోసం ఏకంగా రెండు సార్లు పత్రికా ప్రకటనలు ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించారు తెలంగాణ యువసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అడపా సురేందర్. ఒక ముఖ్యమైన విషయం చెప్పాలంటూ, ఆ ప్రకటనలో అభ్యర్థించి రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు తెర తీశారు. ఆ తర్వాత రంగారెడ్డి- హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పోటీకి నిలబడి తనను గెలిపిస్తే ఏకంగా శాసన మండలినే రద్దు చేయించేందుకు ప్రయత్నిస్తానంటూ ప్రకటనల చేసి మరోసారి సంచలనం సృష్టించారు. అయితే ఇప్పుడు కేసిఆర్ ను అడపా సురేందర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిసి చర్చించినట్లు తెలుస్తోంది. ఒక వేళ ఇదే కార్యరూపం దాలుస్తే 5వ, అభ్యర్థి గా అడపా సురేందర్ ను పోటీలో నిలబెట్టడం ఖాయం కానుంది. ఇవన్నీ పక్కన పెడితే కేసీఆర్ ఆయననే ఎందుకు పొలిటికల్ అస్త్రంగా వాడుకోబోతున్నాడు అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను

- **మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు**

**హైదరాబాద్,మార్చి8( వెలుతురు):**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాస్గవాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు. చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు.. ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



# ఎపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే

- **పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు**
- **డీలిమిటేషన్‌తో న్యాయం జరుగుతుందా అన్న అనుమానం**

**న్యూఢిల్లీ,మార్చి8( వెలుతురు)):**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల



సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

## రాఘవేంద్ర నగర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వెలుతురు, హయత్ నగర్, మార్చి 8:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ రాఘవేంద్ర నగర్ అభ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం రాఘవేంద్ర నగర్ కమిటీ హాల్ లో మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి, మహిళ సాధి కారకత గురించి వివరిస్తూ మహిళలు అన్ని రంగాల్లో మరింత ఎదగాలని అందుకు వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మహిళలకు ఆయన హామీ ఆయన ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళా సంఘం అధ్యక్షురాలు ఉషా రాణి, అధ్యక్షులు రవీందర్ రెడ్డి , సీనియర్ సిటిజన్ అధ్యక్షులు నరసయ్య ,ఆలయ కమిటీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి,మరియు హయత్ నగర్ సర్కిల్ ఆసరా కమిటీ ఉపాధ్యక్షులు యాది రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు హరినాథ్ బాబు,కైలాష్ నాథ్ , బుచ్చి రెడ్డి , నరహరి,కీర్తి ,ధనలక్ష్మి , హేమలత, శోభారాణి , పద్మా మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ లో మహిళ సొసైటీ భవనం ప్రారంభం

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు, ఎల్ బి నగర్, మార్చి 8:** ఎల్ బి నగర్ నియోజక వర్గం మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ మహిళా భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మహిళా భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, కాలనీలోని కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉండటం, కొత్త డ్రైనేజీ పనులను మంజూరు చేయడం, రహదారి విస్తరణ అవసరం, ట్రంక్ లైన్ వ్యవస్థ మధ్యలోనే ఆగిపోవడం వంటి సమస్యలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి వివరించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనులను దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి, అనంతరం రహదారి పనులు చేపడతామని, అలాగే ట్రంక్ లైన్ పనులుత్వరలోప్రారంభమవుతాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అదనంగా, కాలనీలోని పార్కును కూడా త్వరలో అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, చంద్రా రెడ్డి, నాగార్జున రెడ్డి, కాలనీవాసులు కొండారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, పరశురాం, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు విజ్ఞప్తి చేసిన బీసీ నేతలు

- **కూనంనేని సానుకూలంగా స్పందించారని వెల్లడించిన బీసీ నేత లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:**



ఎమ్మెల్సీగా సిపిఐ కి అవకాశం వస్తే బీసీలకే ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారిని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ 50 శాతానికి పైగా ఉన్న బీసీలను సిపిఐ గౌరవించి గౌరవప్రదంగా ఆ యొక్క ఎమ్మెల్సీ సీటును మొదటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బడుగు బలహీనవర్గాలకు చెందిన బీసీ బిడ్డకు ఇచ్చి సిపిఐ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని కోరారు. మొదటి నుంచి కమ్యూనిస్టు పార్టీలకు బీసీలే అండగా ఉన్నారని అన్నారు.దీనికి కూనంనేని గారు సానుకూలంగా స్పందించారని లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ సీనియర్ నాయకులు స్టాలిన్ పాల్గొన్నారు.ద

## తెలంగాణ గిరిజన గురుకుల విద్యాసంస్థల ఉపాధ్యాయ సంఘం (TTREITA) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'వర్క్ లైఫ్ బ్యాలెన్స్' పై ఆన్లైన్ సదస్సు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:**



తెలంగాణ గిరిజన గురుకుల విద్యాసంస్థల ఉపాధ్యాయ సంఘం (TTREITA) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల కొరకు మార్చి 8, 2025న 'వర్క్ లైఫ్ బ్యాలెన్స్' అనే అంశంపై ఆన్లైన్ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రఖ్యాత కౌన్సిలర్, RIE మైసూరు ప్రొఫెసర్ డా. భారతి కులశేఖర్ వక్తగా వ్యవహరించారు. ఆమె ప్రసంగంలో మహిళలు తమ ఉద్యోగాన్ని తమ ఛాయిస్‌గా గుర్తించుకోవాలని, 'నేను అన్నీ చేయగలను' అనే సూపర్ వుమెన్ సిండ్రోమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదే విధంగా, తమను తాము ప్రేమించుకోవాలని, తమ కోసం కొంత సమయం కేటాయించుకోవాలని సూచించారు. అలాగే, మన మనోభావాలను సకారాత్మకమైన అంశాలపై ఖర్చు చేయరాదని, ఏ జ్ఞాపకాలైనా డేటాగా మాత్రమే భద్రపరచుకోవాలని, ఎమోషన్స్ జతపరిస్తే మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశముందని తెలియజేశారు. మహిళలు తమ శక్తిని, ప్రతిభను ప్రపంచాన్ని మరింత మెరుగ్గా చేసేందుకు వినియోగించుకోవాలని, నిరంతరం ప్రోత్సాహించుకుంటూ మరింత సాధికారత దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో TTREITA రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రుషికేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీ రామచందర్ రావు, అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి మరియు కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని మహిళా ఉపాధ్యాయులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సదస్సు మహిళా ఉపాధ్యాయుల్లో మంచి ప్రేరణను కలిగించినట్లు అంతా అభిప్రాయపడ్డారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫేర్

- **హయత్ నగర్ నారాయణ స్కూల్ సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్**





**హయత్ నగర్ వెలుతురు మార్చి 08:**

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫేర్ ఉపయోగపడుతుందని, వాటి ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ బయటపడుతుందని నారాయణ స్కూల్ జి.ఎం గోపాల్ రెడ్డి, ఏ.జీ.ఎం రవీంద్రబాబు అన్నారు. హాయత్నగర్ నారాయణ స్కూల్ లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అనేక ప్రదర్శనలు తయారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, జీ.ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం లు రవీంద్రబాబు,మనోహర్ రెడ్డి, హెచ్.ఆర్ మౌళి , ఆర్ అండ్ డి హెడ్స్ శివరంజని, మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, వాణి, ప్రియాంక హాజరై విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికితీయడం లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీలోని ప్రముఖులు విచ్చేసి విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి, ఏ.ఓ చంద్ర శేఖర్ గౌడ్,ఏడి నజీర్, వైస్ ప్రిన్సిపల్ మానస, లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



# ఆకట్టుకున్న సిని సంగీత విభావరి

- **ప్రేక్షకుల ఆదరణ చూరగొన్న గాయని రేవతి పుట్టినరోజు వేడుకలు.....**

**వెలుతురు సిటీ కల్చరల్ 08, మార్చి :**



రాగా ఆర్ట్స్ కల్చరల్స్, శ్రీరామ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ గాయని వింజమూరి రేవతి పుట్టిన రోజు సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సిటీ కల్చరల్ సెంటర్లో ఏర్పాటు చేసిన సంగీత వి భావరి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్ర మంలో ముందుగా జ్యోతి ప్ర జ్వలన లో గాయని గాయకులంతా పాల్గొనగా రేవతి ఆలపించిన శు క్లాంబర ధరం విష్ణుంతో శుభారంభం చేశారు. అనంత రం గాయని రేవతి ఆలపించిన సత్యం శివం శంకరం, ప్రేక్షకుల కరతాళధ్వనులు అందుకుంది. అందాల గాయని శ్రీదేవి ఆ లపించిన హిందీ పాట, భాస్కరభట్ల సిరి మల్లి నీవే విరిజల్లు కావే శ్రీదేవి భాస్కర భట్ల అందమా అలా అలా సాగిపోయారు. కే.ఈ.రాజు రాజేశ్వరి ఆలపించిన హిందీ పాటలు ఆకట్టుకున్నాయి. భాస్కర్ రేవతి మధూ వనిలో రాధికవో, రేవతి, బాబురావులు అద్భుతం గానం చేశారు. కార్యక్రమం ఆసాంతం శ్రీరామ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గొర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కొనసాగగా కార్యక్రమ వ్యాఖ్యాతలుగా పరమేష్, ఏ హెచ్ తులసీ రామ్ అలరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, గాయని గాయకులు గాయని రేవతిని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవము



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 8**

గాయత్రి నగర్ కాలనీ మహిళా మణులకు మహిళా దినోత్సవం గాయత్రి నగర్ అసోసియేషన్ ద్వారా మహిళలను ఘనంగా సన్మానం చేయడం జరిగింది జరిగింది. గాయత్రి నగర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపత్ కుమార్ గాయత్రి, అరుణ మాట్లాడుతూ ఆకాశంలో సగభాగం మహిళ , దేవుడు ప్రకృతిని సృష్టిస్తే మహిళ మానవ జన్మకు సృష్టికర్త భూమి మీద వెలిసిన దేవత ఆత్మీయత, అనురాగం, ప్రేమ అభిమానాలకు, ఓర్పు, సహనానికి ,అనుబంధాలకు ప్రతిరూపమే మహిళా మహిళలు ప్రభుత్వ రంగాలలో రాజకీయ ఆర్థిక అన్ని రంగాలలో సమాన అవకాశాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో రాణించాలి సృష్టిలో ఆడ మగ సమానమే అందుకే మహిళలని వివక్షత లేకుండా సమానంగా గౌరవించినప్పుడే మహిళలను ఉన్నతంగా చూసినప్పుడే ఆ దేశం ఉన్నతంగా అగ్ర దేశంగా మారుతుంది మహిళా శక్తి ఎంతో గొప్పది అని అన్నారు. సెలవు లేకుండా శ్రమించే నిరంతర శక్తి ఆమె ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు విద్య వైద్యం వ్యాపారం రాజకీయాలు క్రీడలు నటన టెక్నాలజీ బ్యాంకింగ్ అంతరిక్షం ఇంటి బాధ్యతలతో సహా అన్ని రంగాలలో రాణిస్తూ మహిళా సాధికారత సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు అన్నారు భారతదేశంలో మొదటి ప్రధాని ఇందిరా గాంధీ భారతదేశం నుంచి అంతరిక్షంలోకి వెళ్లిన మొట్టమొదటి మహిళా కల్పన చావ్లా భారతదేశంలో మొత్తం మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వీళ్లంతా గొప్ప మహిళలుగా రాణించారు అన్నారు. ఈ కార్యక్రమంలో రష్మీ సంధ్య, సునంద, సౌజన్య, అరుణ, గాయత్రి, స్రవంతి, నరోత్తమ రెడ్డి, కిషన్ రావు బానమ్మ రాఘవేందర్ పంతులు నర్సింలు బాలాజీ నందు రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత కాంగ్రెస్ తోనే సాధ్యం

- **మహిళ శిశు సంక్షేమ, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**
- **సెక్యూరిటీ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:**

మహిళా సాధికారిత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని మహిళా శిశు సంక్షేమ, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం సచివాలయంలో సెక్యూరిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ ఆధ్వర్యంలో ఆమె కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కుటుంబంలో మహిళ ఆర్థిక వృద్ధి సాధిస్తే ఆ కుటుంబం అభివృద్ధి సాధిస్తుందని, కుటుంబం అభివృద్ధి చెందితే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. దీన్ని గమనించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పథకం మహిళల పేరు మీద తీసుకువచ్చేం దుకు ప్రణాళికలు రచిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు మొదలుకొని ప్రతి పథకం మహిళల పేరు మీద ఇస్తున్నారన్నారు. భవిష్యత్ లో కూడా ప్రతి పథకం మహిళల పేరు మీద ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భవిష్యత్ లో మరింత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ రమ్యా రావు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో వివిధ స్థాయిలో వారు చేస్తున్న సేవలను గుర్తించి మహిళా మణులకు అవార్డులను బహుకరించిన సహాయ ఫౌండేషన్





**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:**

శనివారం రోజున తాజుడక్కన్ హొటల్లో బంజారా హిల్స్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే 2025 సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ స్థాయిలో వారు చేస్తున్న సేవలను గుర్తించి మహిళా మణులకు అవార్డులను బహుకరించారు ఈ కార్యక్రమంలో మన్నెబోయిన దుర్గా మాధవి యాదవ్ గారిని మహిళా పురస్కార్ 2025 బహుకరించిన పురస్కార గ్రహీతలు ఎంబి. దుర్గా మాధవి యాదవ్ మరియు ఎం రేణుక యాదవ్. డాక్టర్ జి ప్రణీత. గౌరవనీయులు ప్రిన్స్ రన్ ఆఫ్ యార్ ఖాన్ నిజం వారసులు. సినిమా హీరో గౌరవ సుమన్ గారు. పూనం సినిమా హీరోయిన్. పవన్ కుమార్. లక్ష్మి. శ్యామల కృష్ణమరాజు. తదితరులు పాల్గొన్నారు మహిళలు ప్రపంచంలోనే గొప్ప మేధస్సు కలిగిన వారని కొనియాడారు.

## హయత్ నగర్ కోర్టులో జాతీయ ప్రజా న్యాయ పీఠం

-: బొడ్డు బిక్షపతి గౌడ్.




**వెలుతురు, హయత్ నగర్, మార్చి 8:**

హయత్ నగర్ కోర్టులో శనివారం నాడు జాతీయ ప్రజా న్యాయ పీఠం నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ ప్రజా న్యాయ పీఠం లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రాజి పడదగ్గ కేసులను మొత్తం 3946 కేసు లను రాజీ కుదుర్చుకోవడం జరిగింది.ఈ జాతీయ ప్రజా న్యాయ పీఠం లో హయత్ నగర్ 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా,లక్ష్మణరావు ,హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్,జనరల్ సెక్రెటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బండి నరేష్, భార్గవి, మేకల సతీష్,ఈశ్వర్,యాదయ్య రాజేష్, కోర్టు సూపరిండెంట్. ధార రాములు, శారద,సాంబశి వరావు, వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు, ప్రభాకర్ గౌడ్, రామ్మోహన్, సత్యనారాయణ, ప్రవీణ్,నర్సింగ్ రావు, హయత్ నగర్ సిఐ పల్స నాగరాజుగౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ సిఐ బి ,అంజిరెడ్డి, ఏపీపీ లావణ్ కుమార్ లతో పాటు పలువురు అధికారులు న్యాయ వాదులు, కేసుల కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు,

## మహిళలు అని రంగాల్లో రాణించాలి

- **దేశ అభివృద్ధికి మహిళలే కీలకం**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా చైతన్య సమితి వారు శివం రోడ్డు, శ్రీధర్ ప్లాజా అపార్ట్మెంట్ కార్యాలయంలో గత నలభై ఏళ్లుగా వివిధ రంగాలలో వారు చేసిన సేవలను గుర్తిస్తూ సి. గిరిజా రాణి, కె.జ్యోతి, సి. రమణి, సి.రాధా, గార్లను ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ కవి,విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ ఎన్ని చట్టాలు ఉన్నా ఈ నాటికి మహిళలు వివక్షకు గురవుతున్నారని , వారి పురోగవృద్ధికి, పరిరక్షణకు ఇంకా పోరాటాలు జరగాలని అందుకు పురుషుల మద్దతు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కె. వి.తిరుమల రావు, వినేష్, సి. ఎన్. రావు, సి. పి. రావు మొదలైన వారు పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పి. బడే సాబ్ వందన సమర్పణ చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : బోసుపల్లి ప్రతాప్



**వెలుతురు, ఇబ్రహీంపట్నం, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో బోడ కృష్ణ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథులు బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ ,మాదిగ జేఏసీ ఇబ్రహీంపట్నం ఉపాధ్యక్షులు బండి కృష్ణ, మాజీ ఎంపిటిసి శివలీల, మహిళా మండల మాజీ సమైక్య అధ్యక్షురాలు పంది అనసూయ, నాగిళ్ల రాజమ్మ, , నల్లోల్లా యాదమ్మ, కిన్నెరా అలివేలు, మంద సుమలత తదితరులు హాజరు అయ్యారు, ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా మహిళలందరూ మరింతగా ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు, నేడు ప్రభుత్వాలు 33% శాతం మహిళ రిజర్వేషన్ పేరుకే తప్ప ఇప్పటికీ అమలు కావడం లేదని స్వతంత్ర భారతంలో 78 సంవత్సరాలు గడుస్తున్న మహిళల పట్ల అనేక రకాలుగా ఇబ్బందులకు అరాచకాలకు పాల్పడుతున్నారని వారిపైన కఠిన చర్యలకు ఉపక్రమించాలను ప్రతాప్ డిమాండ్ చేశారు,ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేమంతా వ్యతిరేకిస్తున్నాం. మహిళ అంటే భూదేవి లాగా కొలుస్తున్నటువంటి సందర్భంలో మహిళలకు ఉత్తేజపరుస్తూ మహిళలంతా సమైక్యంగా ఉండాలని, ఈ దేశాన్ని అన్ని రంగాలలో మహిళలంతా ముందుకు రావాలని డాక్టర్లుగా లాయర్లుగా ఇంజనీర్లుగా కలెక్టర్లుగా పోలీసు అధికారులుగా అన్ని రంగాలలో ముందుకు వచ్చిన మరింతగా ముందుకు సాగాలని ప్రతాప్ కోరారు,ఈ సమాజాన్ని నడిపించే నడిపించాల్సిన బాధ్యత మహిళలపై ఉంది కనుక మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారందరినీ అభినందిస్తున్నామని బోసుపల్లి ప్రతాప్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు,



# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్ర..

- కేసీఆర్ బిజేపిలో కలవడం ఖాయం, అధికారం అనేది మీ కల్ల....
- కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డుకున్నా కిషన్ రెడ్డి, బట్టబయలు కావడంతో అఖిలపక్ష సమావేశానికి డుమ్మా...
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..



**కూకట్ పల్లి మార్చి 8 వెలుతురు:** బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఫైర్ అయ్యారు. ప్రజా ప్రభుత్వంపై బిజెపి, బీఆర్ఎస్ కేసీఆర్, హరీష్ రావు మాట్లాడిన వ్యాఖ్యలపై శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి కృషి చేస్తుందన్నారు. ప్రజలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని భవిష్యత్తులో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. పార్టీ క్యాడర్ లో ఆత్మస్థైర్యం నింపడానికి కెసిఆర్ తప్పుడు స్టేట్మెంట్లు చేస్తున్నాడని ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ మల్లగుల్లాలు పడుతుందన్నారు. బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు పట్టించుకోరని నాలుగేళ్ల తర్వాత కూడా కేసీఆర్ బయటకి వచ్చే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వాళ్ళ కోసం మాత్రమే పోరాడుతున్నారు. బీఆర్ఎస్ కు తెలంగాణలో భవిష్యత్తు ఉంటుందనుకోవడం భ్రమ అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీజేపీ ఓట్ల కోసం.. ఎన్నికల కోసం పోరాడుతోందన్నారు. ప్రజల కోసం బీజేపీ ఎప్పుడు పోరాటం చేయదన్నారు. ఉప ఎన్నికలు వస్తే సత్తా చటుతాం అనే బీఆర్ఎస్.. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్క చోట కూడా ఎందుకు పోటీ చేయలేదని ప్రశ్నించారు. అంటే బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందం సూచికగా దీన్ని చూడాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పోరాటం చేసి.. బీజేపీ కి ఓట్లు వేయించిందని కేసీఆర్ బిజెపి లో వాలిపోవడం ఖాయం మళ్ళీ గెలిచేదే లేదు..రేవంత్ రెడ్డిని ఎదుర్కోవడం కేసీఆర్ వల్ల కాదన్నారు. బీజేపీతో రాజకీయ ఒప్పందమే మిమ్ముల్ని ముంచింది భవిషత్తులో ముంచబోతుంది అన్నారు. మీ వల్ల రాష్ట్రానికి రూపాయి ఉపయోగం లేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు పనికిరాని మంత్రులు. దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మిమ్ముల్ని ఎవ్వరూ నమ్మరు అని అన్నారు. కేసీఆర్ ను మైమరిపించేలా కిషన్ రెడ్డి మాట్లాడుతున్నాడని బండి సంజయ్ కేంద్ర మంత్రి నా లేక మూర?పు మనిషా అర్థం కావట్లేదని, ముస్లిం ల మీద విషం చిమ్మితే హిందుత్వం బలపడుతదని బండి సంజయ్ అనుకుంటుండు. తెలంగాణ ప్రజల్ని వంచించిన మిమ్ముల్ని అక్కున చేర్చుకుంటారనేది కల్ల. భవిష్యత్ లో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోటీ చేసి బీజేపీ నీ భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జగదాల పార్టీగా మారింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణ కు ఇచ్చిందేంటీ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు సిద్ధం.. ఈ విషయాలపై ఎక్కడికైనా బహిరంగ చర్చకీ సిద్ధం.. బిజెపి నాయకులు సిద్ధమా, కేంద్ర మంత్రులకు చేతనైతే రాష్ట్రానికి నిధులు తీసుకురండి. అంతే కానీ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి అడ్డుపడవద్దని హెచ్చరించారు.




# కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**కూకట్ పల్లి మార్చి 8 వెలుతురు:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ లోని మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, స్థానిక మహిళలతో కలిసి ఆమె వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ఆశ వర్కర్లకు పోస్టింగ్ ఇస్తూ వారి వేతనాలని పెంచారని అలాగే అంగన్వాడి టీచర్స్, ఆయాల వేతనాలు పెంచారని తెలియజేస్తూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశా వర్కర్లకు నిశ్చిత వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వట్టి మాటలతో మోసం చేయడం మానుకొని మహిళా అభివృద్ధికి పాటుపడాలని వారు మహిళలను కోటీశ్వరులు చేస్తామని ప్రతి మహిళకు 2500 , మహిళ విద్యార్థులకి స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీలను ఈ మహిళా దినోత్సవ సందర్భంగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా సైన్స్ ఫెయిర్..



**కూకట్ పల్లి మార్చి 8 వెలుతురు:** మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు హాజరై విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామని అన్నారు. విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించడం, భౌతిక, రసాయన, సాంఘీక శాస్త్ర, జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో చూపంచడం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, రెహ్మాన్, శివ, కృష్ణవేణి స్కూల్ జోనల్ మేనేజర్ ఎల్.బుజ్జి రెడ్డి, లోకల్ డైరెక్టర్ ఏ. నాగరాజు, ప్రిన్సిపాల్ పి.రాధారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మీకు వందనం..



**మేడిపల్లి, వెలుతురు:-** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పీర్జాధిగుడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 250 మంది మహిళలతో అంగరంగ వైభవంగా క్రీడలు నిర్వహించారు.. ఈ పోటీల్లో క్రిడాకారులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు. అనంతరం మహిళలు అందరూ ప్రేమతో సహబంతి భోజనం చేశారు.. తర్వాత మహిళ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు తమ తమ ప్రసంగాన్ని వినిపించారు. తదనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ఈ మేరకు క్రీడల్లో విజేతలకు మెమోంటో అందించారు దొంతిరి హరిశంకర్ రెడ్డి.. వచ్చిన ప్రతి మహిళకు శాలువతో మర్యాదపూర్వకంగా సన్మానించి గౌరవించుకున్నారు.. అదేవిధంగా 25వ డివిజన్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికురాళ్లను కూడా ఆయన ఘనంగా సన్మానించి బహుమతులను అందించారు.. ఈ సందర్భంగా ఆయన హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్పదని ఆయన కొనియాడారు.. మహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.. మహిళా సంక్షేమం, మహిళా భద్రతకు తాము ఎల్లవేళలా పనిచేస్తామని భరోసా ఇచ్చారు.. మహిళలు చాలా శక్తి వంతమైన వాళ్లు అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పీర్జాదిగుడా 25వ డివిజన్ లోని విహరిక, శ్రీ సాయి నగర్, సాయి హిల్స్, క్రాంతి కాలనీ ల మహిళలు, కాలనీల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# మహిళలు, పిల్లల ఆరోగ్యం పరిరక్షణ మా ప్రధాన లక్ష్యం

**మేడిపల్లి, వెలుతురు:-** మిరాకిల్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ వీ ఫౌండేషన్ వ్యవస్థకులు, పీర్జాదిగుడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కోరారు.. మహిళలు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్ వీ ఫౌండేషన్, బాలాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా మిరాకిల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.. ఈ వైద్య శిబిరం మార్చి 9, 2025 ఆదివారం ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు గణేష్ మండపంలో నిర్వహిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో మహిళలకు, పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించబడతాయని అన్నారు... అనుభవజ్ఞులైన వైద్యులు, ఆరోగ్య నిపుణులు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందిస్తారు



పేర్కొన్నారు.. మహిళలు, పిల్లల ఆరోగ్యం పరిరక్షణ మా ప్రధాన లక్ష్యం అన్నారు.. ఈ వైద్య శిబిరం ద్వారా పీర్జాదిగూడ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు మా ఆర్ వీ ఫౌండేషన్ కట్టుబడి ఉంటుందన్నారు.. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఇంకా ఏవైనా డౌట్స్ ఉంటే 040 22104104, 7440108108 నెంబర్లకు సంప్రదించాలని ఆయన సూశించారు..

# ప్రవిత్రంగా రంజాన్ మాసం ను జరుపుకోవాలి

\- సీఐ నాగరాజు గౌడ్




**వెలుతురు, హయత్ నగర్, మార్చి 8:** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని హయత్ బాక్సీ పెద్ద మసీద్ లో శనివారం నాడు ముస్లిం ప్రముఖులు, మత పెద్దలను హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ పల్లా నాగరాజు గౌడ్ రంజాన్ మాసంలో భాగంగా కలిశారు, ఈ సందర్భంగా సీఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ రంజాన్ పర్వ మాసం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని ఈ మాసం ప్రవిత్రంగా జరుపుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం ప్రముఖులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు,.

# గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



**కూకట్ పల్లి మార్చి 8 వెలుతురు:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ తిరుమల హిల్స్ కాలనీ లో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమల హిల్స్ కాలనీలో రోడ్లు, కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు విన్నవించారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో , రాఘవ , సాంబశివ రావు, రాజు, అశోక్, మౌనిక, ప్రసన్న, స్వాతి, సంధ్య, శ్రీదేవి, రోహిణి, మహాదేవపురం కాలనీ అధక్షులు వెంకట్ రెడ్డి, రామ్ చందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, అజయ్, గఫ్ఫార్ , చాంద్, శ్రీనివాస్, చారీ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు భూదేవికి ఉన్నంత సహనం ఉంటుంది..

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్...



**కూకట్ పల్లి మార్చి 8 వెలుతురు:** మహిళలకు భూదేవికి ఉన్నంత సహనం ఉంటుందని అందుకే కుటుంబ భారం, సమాజ భారాన్ని మోయగలిగే శక్తి మహిళలకు ఉంటుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లో 1వ ఫేజ్, దీన్ దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, కుమారచారి, పారిశుద్ధ మహిళా కార్మికులు, ఆరోగ్య సిబ్బంది, కమిటీ సభ్యులతో కలిసి ఎన్వైకే సభ్యులు కుమార్ యాదవ్ కేక్ కట్ చేసి, మహిళలకు సన్మానం చేసి మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు అర్ధరాత్రి నుండే వీధుల్లో తిరుగుతూ రోడ్లు అన్ని శుభ్రం చేసి పరిసరాలను అందంగా తయారు చేయడానికి చేసే త్యాగాలు గొప్పవని అన్నారు. అలాగే ఆరోగ్య సిబ్బంది గల్లి గల్లి తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తారని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళలు అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి లక్ష్మి, సంస్కృతిక కార్యదర్శి హేమలత, రఘు, సునీల్ గౌడ్, శంకర్, శాస్త్రి ఆరోగ్య సెంటర్ ఇంచార్జ్ లు శశికళ, గుణవతి, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ డివిజన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



**కూకట్ పల్లి మార్చి 8 వెలుతురు:** వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారికి భూమాతకు ఉన్నంత సహనం, ఓర్పు ఉందని అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం బేటి బచావో-బేటి పడావో నినాదంతో మహిళల విద్యకు, సంక్షేమానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చిందని, అంతేగాక వివిధ రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వారికి ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, రేపన్ రాజు, నర్సింగ్ రావు, తిమ్మయ్య, కనకయ్య, లక్ష్మణ్, వేణు, లలితారెడ్డి, మమత, రేణుక, జయ శ్రీ, బిజెపి కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవం




**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ మార్చ్ 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి,అనంతరం గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారిని వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను సన్మానించనైనది. ఈ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి మహిళలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదు, పైగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై అత్యాచారాలు హత్యలు మితిమీరినవి, కాంగ్రెస్ 6 గ్యారంటీలు 420 హామీలతో మహిళలని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక పోయింది, ఈ ప్రభుత్వానికి మహిళలు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా తెలియజేస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులతో గాంధీ పార్క్ నుండి తంగడిపల్లి రోడ్డు చౌరస్తా వరకు,బస్ స్టేషన్ రోడ్డు మీదుగా చాకలి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి రావాలని కోరనైనది. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమ , ర్యాలీలో మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక, తడక సురేఖ, నూనె మాధవి, పోలోజు గాయత్రి రేవెల్లి స్వప్న,గోశిక నీరజ,ఊడుగు విజయలక్ష్మి,ముత్యాల పుష్ప, వనం జయశ్రీ, పిల్ల అంజమ్మ, ఊదరి శారద,వర్మ నాగరాణి,అమృతం కృష్ణవేణి, ఫర్ని గాయత్రి, బొడిగ పద్మ, బొడ్డు రేణుక, కూడుగు మహేశ్వరి, పల్చం ఇందిరా,నల్లంకి జ్యోతి, కాత్రోతు లక్ష్మీ,పి జ్యోతి,ఎన్ సరిత,గోషిక లావణ్య,పర్నే రాని,ఇటకాల విజయ,బంగారు సంతోష,బాదరాజు లక్ష్మి, కురుమిద్ద నవ్య,వీరమల్ల ధనలక్ష్మి, మాధగోని వజ్రమ్మ తదితర మహిళా మణులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ సిబ్బందిని సన్మానించిన షరీఫ్



**వెలుతురు, సంస్థాన్ నారాయణ పూర్, మార్చి 8:** మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో మహిళలకు శాలువాలతో ఘన సన్మానం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకుడు రహీమ్ షరీఫ్ ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లోని మహిళా సిబ్బందికి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో శాలువాలతో వారిని ఘన సన్మానం తో సత్కరించారు, అనంతరం మహిళా లకు స్వీట్లు పంపిణీ చేసి వారికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమం సందర్భంగా రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ మహిళల0దరు సమాజంలోని అన్ని అవకాశాలను అందుకుని ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుకైసర్,హాస్పిటల్ సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకూరల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ మురళి గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు అభినందన ఉత్సవంలో మహిళల ఆరోగ్యం పై ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక హాజరై మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పైన దేశ సుసంపన్నత ఆధారపడి ఉంది. కావున మహిళలు తమ ఆరోగ్యము,యెడల శ్రద్ధ వహించాలని తెలిపారు, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేసి అభినందన సన్మానము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు బడుగు శ్రీరాములు, చౌటుప్పల మండల ప్రజా పరిషత్ పూర్వ ఉపాధ్యక్షులు బొంగు జంగయ్య గౌడ్,సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనము....



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 8 :** నీర్నెముల గ్రామం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుకున్న 1999 నుండి 2006 సంవత్సర కాలంలో 1 నుండి ఏడవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత కలసి ఆత్మీయ సమ్మేళనము మల్లికార్జున గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు లు పాల్గొన్నారు. కార్యక్రమం లో టీచర్లు వెంకటేశ్వర్లు, వెంకన్న,రాణి , శారదా , రూప , ఝాన్సీ, , భాస్కరచారి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..

- మహిళా దినోత్సవ సందర్భంగా కోటి మంది మహిళలకు లబ్ధి చెందే పథకాలు..
- నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పథకాలు ప్రారంభం..
- మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ..
- కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి మార్చి 8 వెలుతురు:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎస్ఎస్ఆర్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరున ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, 500 రూపాయలకే గ్యాస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళల హక్కుల కోసం 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలనీ డిమాండ్ చేస్తూ చేపట్టిన భారీ నిరసన ఉద్యమం చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులకు మిన్నగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలని స్పష్టం చేశారు. గృహిణిగా, శ్రమజీవిగా, ఉద్యోగిగా, ప్రజాప్రతినిధిగా, అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పని చేస్తున్నా ఆమెకు తగిన గుర్తింపు రావడం లేదు. ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదు. ప్రజా ప్రతినిధులుగా స్థానం సంపాదించినా భర్తల చేతిలో కీలుబొమ్మలుగానే ఉన్నారు. మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలో కానరావడం లేదు. నేటికీ మహిళగానూ, శ్రామిక మహిళగానూ, పౌరురాలిగానూ దోపిడీకి గురౌతూనే ఉంది. ఇన్ని సమస్యలున్నా కొందరు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, తూము మనోజ్ కుమార్, తూము వినయ్ కుమార్ ఓబీసీ సెల్ చైర్మన్, అక్బర్ బాయ్, మస్తాన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, స్వరూప ముదిరాజ్, కొమ్మ బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్ గుప్తా, భారీ సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



**వెలుతురు, సూర్యాపేట జిల్లా, మార్చి 8:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్ మండల కేంద్రంలో ఎండిపోయిన పంట పొలాలకు సంబంధించిన రైతులు సైరెడ్డి వీరారెడ్డి, సబాది మల్లారెడ్డి, సత్తిరెడ్డి, బండారి కృష్ణ రెడ్డి, సబాది రాజేశ్వరి, బద్దం జ్యోతి, ఇమ్మరెడ్డి లింగారెడ్డి, నవీన్ రెడ్డి ల పంటలను క్షేత్ర స్థాయిలో శనివారం పరిశీలించారు, రైతులకు అవసరమైన కాళేశ్వరం జలాలు ఇవ్వడం ప్రభుత్వం కు చేతకాకపోతే కేసీఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో రైతాంగానికి నీళ్లు అందించిరైతు సంతోషం చేసి చూపిస్తామనీ మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లు తెలిపారు,నూతనకల్ మండలంలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను కన్నీరు పెట్టించిందని విమర్శించారు, కేసీఆర్ పై కక్ష సాధింపు చర్య రైతులకు శాపంగా మారిందన్నారు, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యం తెచ్చిన కరువుగా వారు తెలిపారు,రైతులకు నీళ్లు అందించాలనే సోయి కూడా ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు,రైతుల పంట పొలాలు ఎండిపోతుంటే అధికార పార్టీ నాయకులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు,ఈ ప్రాంతంలోని రైతాంగానికి ఎస్సారెస్పీ కాల్వల ద్వారా రెండు పంటలకు నీళ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని వారు గుర్తు చేశారు,రైతు వ్యతిరేక ప్రభుత్వం ఇది. డబ్బులు దోచుకోవడం ఒక్కటే సీఎం కు అధికార పార్టీ నేతల పని అని అన్నారు,ప్రాజెక్టులాల్లో నీళ్లు ఉండి కూడా కాంగ్రెస్ నాయకుల అజ్ఞానం వల్ల పొలాలకు నీళ్లు రావడం లేదని విమర్శించారు, 2014 కంటే ముందు ఉన్న పరిస్థితులు మళ్ళీ వచ్చాయనీ, ఇసుక దోపిడీ కొరకు కాళేశ్వరం లిఫ్ట్ లను నడపడం లేదని జగదీష్ రెడ్డి, కిషోర్ కుమార్ లు ఆరోపించారు, గోదావరి నీళ్లు తీసుకుపోతాం అని చంద్రబాబు అంటే కూడా తెలంగాణ సీఎంలో చలనం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాల్వలకు నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ లు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

- సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బస చేసిన
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**
ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహాన్ని బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో పాటు సందర్శించి తరగతి గదులు, వంటశాల, భోజనశాల, ఆర్.ఓ. ప్లాంట్, విద్యార్థుల గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరి గోడ, అదనపు గదులు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థుల ఆరోగ్యం కోసం వ్యాయామం, ధ్యానం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యా బోధన, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, ప్రిన్సిపల్ సిద్దయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సతీమణిని సన్మానించిన భర్త

- ఎస్ఐ భార్యకు శాలువా కప్పిన బిజెపి నేత ఏమాజి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ0 సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యల ఏమాజి తన భార్య లలితను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ కుటుంబంలో ఉన్న వారిని మాత్రం పట్టించుకోరు. తమ కుటుంబ సభ్యులను భార్య,



తల్లీ, పిల్లల్ని పట్టించుకోరు. సమాజానికి మెసేజ్ ఇవ్వాలనే ఉద్దేశంతో తన భార్యను సన్మాణించినట్లు కొయ్యల ఏమాజి తెలిపారు. ఆయన భార్య లలిత రామకృష్ణపూర్ ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్నారు.



## భువనగిరి లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవం



**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 8:** యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడిహక్కులపోరాటసమితి ఆధ్వర్యంలో శనివారం నాడు జిల్లా కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని భూక్యా సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మహిళల చేత కేక్ కట్ చేయించారు, అనంతరం మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళ పోలీసులను ఘనంగా సన్మానించిన సీఐ మన్మధ కుమార్




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 8 :** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ లను శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శాలువా, పూలమాలలతో పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మన్మధ కుమార్ సిబ్బందితో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు యాదగిరి, హరికృష్ణ, లక్ష్మణ్, కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మి మహిళా కార్మికులకు సన్మానం




**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 8**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులు సన్మానం చేయడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిగి స్వాములు మాట్లాడుతూ, శ్రామిక మహిళా శక్తి గొప్పదని శ్రమలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. కేవలం మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళా దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నకిరేకంటి రాము, హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బూడిద బిక్షం, గ్రామపంచాయతీ శ్రామిక మహిళా కార్మికులు కాడ యాదమ్మ,గాదె మంగమ్మ, నకిరేకంటి వసంత జోగు లక్ష్మి,నకిరేకంటి ప్రమీల,కొమ్ము లక్ష్మమ్మ,కొమ్ము కవిత,పద్దల ధనమ్మ గాదె భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫ్ నగర్ కాల్వ ద్వారా రైతుల పొలాలు సస్యశ్యామలం చేయాలి

- బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 8**
మండలంలోని ఆసిఫ్ నగర్ కాల్వ క్రింద ఉన్న గ్రామాలైనటువంటి పెద్ద తుమ్మలగూడెం, శోభనాద్రిపురం లక్ష్మాపురం నిర్నముల, దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, కక్కిరేణి, మొదలగు గ్రామాలు ఈ ఆసిఫ్ నగర్ కాలువ నీటి ద్వారా వ్యవసాయం చేయడం జరుగుతున్న, ప్రాంతాలు. దీనిని ఆధారం చేసుకుని రైతులు నాట్లు పెట్టుకొని చివరి దశ(పొట్టల స్థాయి)లో ఉన్నప్పుడు. ఈ ఆసిఫ్ నగర్ కాలువ నీటి నీటిపారుదల అధికారులు కాలువను నిలిపివేయడం జరిగింది. గతంలో ఈ ఆసిఫ్ నగర్ కాలువ డి ఈ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ నామమాత్రంగా నీటిని వదిలి వదలనట్టు వదిలి ఆపివేయడం జరిగింది. ఇది అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు లక్షల పెట్టుబడులు పెట్టి ఈరోజు ఆత్మహత్యలు చేసుకునే విధంగా దారి చూపడం జరుగుతుంది. కావున వెంటనే చివరి దశలో ఉన్న వరి ధాన్యానికి నీటిని అందించి రైతులని ఆత్మహత్యలను నివారించాలని బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి కోరడం జరిగింది. అదేవిధంగా రైతులు భాశకర్ల నరేందర్ రెడ్డి, సోమనబోయిన ఆదినారాయణ, చింతకాయల వీరయ్య, చిల్ల నరేష్, కన్నెబోయినా యాదయ్య కన్నెబోయిన మల్లేష్, తరాల రామచంద్రయ్య, నడిగోటి నరేష్, చిల్ల సైదులు, నోముల శ్రీనివాసులు వివిధ గ్రామాల రైతుల ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి విడుదల చేయాలని అధికారులని వేడుకుంటున్నారు.

## కర్ణాకర్ గౌడ్ ను సన్మానించిన గౌడ్ సంఘ నాయకులు



**వెలుతురు, సంస్థాన్ నారాయణ పూర్, మార్చి 8:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ కంతలమహేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ రాపర్తి కర్ణాకర్ గౌడ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయనను రాష్ట్ర గౌడ సంఘాల నాయకుడు, బీజేపీ నేత వీరమల్ల నర్సింహా గౌడ్ ( వి. ఎన్ గౌడ్) శాలువతో ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని కర్ణాకర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వీఎన్ గౌడ్ మాట్లాడుతూ కంత మహేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి తో పాటు కర్ణాకర్ గౌడ్ కూడా భవిష్యత్ లో అనేక పదవులను పొందాలని వీఎన్ గౌడ్ ఆకాంక్షించారు, ఈ కార్య క్రమంలో వీరమల్ల జంగయ్య గౌడ్, నర్సింహా గౌడ్, బాలరాజ్ గౌడ్, కృష్ణగౌడ్, లింగస్వామి గౌడ్, బద్దం ప్రసాద్, శివ, మధు, అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు మార్చి 08:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మహిళా సాధికారత సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.. గ్రామీణ, పట్టణ మహిళలను, యువతులను, వృద్ధ మహిళలను ఒకే గొడుగు కిందకు చేర్చి, ఆర్థిక స్వాంతంత్ర్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ద్వారా వారిని శక్తివంతం చేయాలనే సంకల్పంతో కోటి మంది మహిళలను సంఘటితం చేసి, వారందరిని కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ మహిళా శక్తి మిషన్ – 2025 కు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని, ఇందిరా మహిళా శక్తి బస్సు పథకంలో భాగంగా.. మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా 600 బస్సులను కొనిపించి, వాటిని అద్దె ప్రాతిపదికన ఆర్టీసీలో నడిపిస్తూ.. మహిళా సంఘాలకు అద్దె చెల్లిస్తూ.. బస్సుల కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు సమకూర్చనుందన్నారు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 10 లక్షల ప్రమాద బీమా వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలతో మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు రాష్ట్ర మహిళా మణులతోపాటు మునుగోడు నియోజకవర్గ ఆడపడుచులందరికి ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగాలు సాధించినా వారికి ఏఐబీఎస్సెస్ ఆధ్వర్యంలో సన్మానం



**జహీరాబాద్ వెలుతురు మార్చి 08:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది రోజుల క్రితం విద్య శాఖలో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేసేందుకు విడుదల చేసిన నియామక అర్హత పరీక్షలో ఉత్తీర్ణులై విద్య శాఖలో జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగాలు సాధించిన తుక్కరం రాథోడ్ జెఎల్, శంకర్ చవాన్ జెఎల్, సతీష్ రాథోడ్ జూనియర్ అసిస్టెంట్ లను శనివారం సాయంత్రం పట్టణంలోని హౌజింగ్ బోర్డులో గల బంజారా భవన్ లో అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ సంగారెడ్డి, నియోజకవర్గ బంజారా కమిటీ ఆధ్వర్యంలో పూలమాల శాలువకప్పి మెమెంటోలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిపి సుభాష్ రాథోడ్, ఏఐబీఎస్సెస్ జిల్లా అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని, చదువుల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో సత్తాచాటి ఎంపికవ్వాలని, సమయణుగుణంగా షెడ్యూల్ తయారు చేసుకొని పోటీ పరీక్షలకు సంసిద్ధం అయిన వారు తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పిపి సుభాష్ రాథోడ్, అల్ ఇండియా బంజారా సేవ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు పవార్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసు నాయక్, బంజారా సొసైటీ నియోజకవర్గ అధ్యక్షుడు మోతీరం రాథోడ్, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ భానోత్ రాజు నాయక్, టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరం రాథోడ్, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ హరికిషన్ తన చిత్ర కళారూపం




**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 8**
ఒక అద్భుతమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ప్రేరేపిస్తున్న, తీర్చిదిద్దుతున్న నడిపిస్తున్న శక్తివంతమైన మహిళలను గుర్తు చేసుకుంటూ రామన్నపేటకు చెందిన ఉపాధ్యాయుడు, కార్టూనిస్టు పాల్వంచ హరికిషన్ తన చిత్ర కళా రూపం ద్వారా మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..

## రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 8**
వాతావరణం లో మేఘా లోకాదాల నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శిరీష మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. చిన్న, చిన్న తగాదాలను కోర్టు దాకా రాకుండా గ్రామంలో కూర్చొని పరిష్కరించుకొని కలిసి,మెలిసి ఉండాలని కోరారు. సివిల్ కేసులను వర్గాలకు చెందిన కక్షిదారులు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ ఒక కార్యక్రమంలో భారత శిక్షణ అధ్యక్షులు మజీద్ , సీనియర్ నాయకులు జిలకర ప్రభాకర్. న్యాయవాదులు మామిడి వెంకటరెడ్డి, దంతూరి సత్తయ్య, నోముల స్వామి, రమేష్, రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు వివిధ మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థుల అవగాహనా కార్యక్రమం



**జహీరాబాద్ వెలుతురు మార్చి 08:**
కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు వారి గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం లో భాగంగా ఫర్టిలైజర్ షాప్ లలో రైతులు ఎక్కువగా ఎలాంటి ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేస్తున్నారు, ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై



యాజమానులను అడిగి తెలుసుకొన్నారు. యాంత్రీకరణలో నూతన పనిముట్ల వాడకం, వాటి పనితీరు గురించి అవగాహన చేసుకొన్నారు. పసుపు బాయిలర్ పాలిశర్ అరటి శ్రెడ్డర్ మల్టిపుల్ మల్చర్ గురించి అవగాహన చేసుకొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ విద్యార్థులు మహాలక్ష్మి వర్ష మానస సంస్కృతి స్వప్న చందన స్నేహ సాత్విక తదితరులు పాల్గొన్నారు.




# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం...

- నియోజకవర్గ మహీళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 08:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆదేశాలతో క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మహీళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ మహీళలతో కలిసి మహీళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలలో మహిళకే ప్రథమ ప్రాధాన్యత నిస్తుందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అలుపెరుగని కృషి చేస్తుందని అన్నారు. సమాజంలో పురుషుడితో పాటుగా అన్ని రంగలలో మహిళలు సమాన పాత్ర పోషిస్తున్నారని, మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహీళలకు మహీళదినోత్సవ జ్ఞాపికలను అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.

## జహీరాబాద్ కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**జహీరాబాద్ వెలుతురు మార్చి 08:**
జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ, జూనియర్ సివిల్ జడ్జి డి. శ్రీధర్ లు సంయుక్తంగా నిర్వహించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. వారు మాట్లాడుతూ మహిళలను గౌరించడం మన సంప్రదాయం అని గుర్తు చేశారు. మహిళలు అన్నిరంగాల్లో రానించాలని సూచించారు. ప్రభుత్వం కూడా మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం ఇస్తుందని, వాటిని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సిబ్బందులకు, మహిళా న్యాయ మూర్తులకు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# సుగుణాల రాశి

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 8**

అందాల అపురూప బొమ్మ వే
అలివేలు సిరిమల్లె తోటవే
సుమగంధ సుగుణాల రాశివే
ఈ సృష్టికే ప్రాణం పోస్తివే
అనురాగాల కలబోత అమ్మవే
మురిపాల ముత్యాల తనయవే
ఆనందాల లోగిల్ల చెల్లివే
మా ఇంటి జాబిల్లి ఇల్లాలివే
పవళించే శయ్యపై రంభవే
అనుబంధాల గంధాల చందానివే
మమత అనురాగాల విరిజల్లవే
కష్టాల కడలిలో కన్నీటివే
బాధలను మోసేటి భూతల్లివే
కడదాకా తోడుండె మా తల్లివే
మా ఇలలో మెలిసిన శ్రీలక్ష్మి

మహిళా మూర్తులందరికీ వందనాలు
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



రచన గడ్డం శ్రీను
9951471459

# రజకుల బతుకు చిత్రం... ఉమ్మడి రాష్ట్రంలో పంగనామాలు..

## కెసిఆర్ ప్రభుత్వంలో బానిసలుగా మార్చిండు..!

## ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేస్తుందా..?

***ఇప్పటివరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు, కొత్తగా ఏర్పడ్డ తెలంగాణలో రజకులకు అన్ని రంగాలల్లో తీరని అన్యాయం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్నదని స్పష్టం చెప్పవచ్చు. ఉద్యమాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రజకులకు న్యాయం జరుగుతుందని అందరూ ఆశించిన మాట తెలిసిందే. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు, బలహీన వర్గాలను కలువుకుంటూ ఉద్యోగస్తులకు సముచిత న్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రజకుల స్థితిగతులను ప్రత్యేకంగా చూడాల్సిన బాధ్యత, ఆవశ్యకత ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో రజకులు దాదావు 15 లక్షల పైచిలుకు ఉన్నారు. ఇందులో మెజారిటీ ప్రజానీకం కరడు గట్టిన పేదరికం, నిరక్ష్యరాస్యతలతో ఉన్నారు. ఇక సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక రంగాలలో రజకులు వెనుకబడి పోయారనేది విస్మరించలేని వాస్తవం. ఇప్పటికీ అగ్రకులాలవారి దాష్టీకానికి భయపడుతూ 'స్వ' కూలాన్ని దాచుకోవడం... మరుగున పెట్టుకోవడం సర్వత్రా జరుగుతుందన్నది జగమెరిగిన సత్యం. అయితే, వేద కాలం నుంచి నేటి వరకు ప్రతి ఒక్కరి నిత్యం జీవితాల్లో రజకులు పాత్ర అద్భుతమైనది. పూరిటి నెత్తురు బట్టలు పిండి, మైలను పోగొట్టి మనిషి రూపొందించే పనిలో అమ్మను మరిపించేలా బడ్డలను ఉతికి అమ్మతనానికి ఆయువు పోసిన చాకలి వీరులను అమర్యాదగా సంబోధించే సంస్కృతి సమాజంలో ఉంది. వారంతా సంస్కారం హీనులు, సామాజిక ద్రోహులేనని చెప్పకతప్పదు. బ్రతుకంతా ఉతుకుడే అయినా బువ్వకు గతిలేని దుస్థితి ఉంటుంది. చెల్లని పైసాయరో చాకలోని చాకిరంత, మల్లెగా మేము మార్చిన మలినమేరా చాకలి బ్రతుకంతా! అన్న మాటలు ప్రస్తుతం ఉపయోగించాల్సి వస్తున్నది. నీలి మందు స్వచ్ఛమైన నీటితో ఉతకబెట్టి, జాడించి, ఇస్త్రి చేసి కమ్మటి సువాసనలతో ఆరోగ్యరక్షణ కోవడం లాంటి దుస్తులను, బట్టలను, వస్త్రాలను అందించిన తొలి రసాయనిక శాస్త్రజ్ఞుడు రజకుడు. అయితే,అటువంటి సుగుణాలు, శ్రమ శక్తి సొంతమైన వ్యక్తి ఇటు ప్రభుత్వం నుంచి అటు ప్రజానీకం నుంచి ఎటువంటి మద్ధతు రాకపోవడం శోచనీయం***

గత 76 సంవత్సరాల పాలనలో వీరి బతుకులలో ఏ ఒక్క రాజకీయ పార్టీ, ప్రభుత్వం వెలుగు నింపలేదు. రజకులను జెండాలు మోసేందుకో, పార్టీలో ఉన్న బడా నాయకుల బట్టలు ఉతకడానికో, పార్టీ కార్యక్రమాలకు దివిటీలు మోసేందుకో, తిన్న గిన్నెలు కడగడానికో వాడుకున్నారు. రాజ్యాధికారంవైపు పోదామని టిక్కెట్లు అడిగితే నీకు టిక్కెట్టు ఇస్తే ఓట్లు ఎవరు వేస్తారురా అంటూ వ్యంగంగా ఈసడిస్తారు. నీవు గెలుస్తే మా బట్టలు ఎవరు ఊతకాలోయ్ అంటూ నీచంగా మాట్లాడుతారు. ఇప్పటికీ వీరు... ఓరీ సాకలోడా.. ఓసేయ్ సాకలిదానా అని హీనంగా పిలిపించుకోవాల్సిందేనా? నీ బాంచన్ దొర.. నీ కాల్మొక్తా అంటూ వంగి వంగి భయంగా బ్రతకాల్సిందేనా? పట్టెడు అన్నం కోసం అమ్మా, చాకలి వచ్చినా, భిక్షం వేయమంటూ ఇప్పటికీ అడిగే వాతావరణం ఉందని తెలుసుకోవాలి. గుల్లలో అడుక్కోవల్సిందేనా? విసుక్కుంటూ పెట్టే ఆ పాసిపోయిన అన్నం తిని బ్రతకాల్సిందేనా? ఎంతకాలం ఈ దుర్మార్గం. మరెంత కాలం ఈ వివక్ష, ఎంతకాలం ఈ నరకం? రజక కులం వృత్తికి బానిసలై దుర్భరమైన జీవితాన్ని గడువుతున్నారు. వీటిపై రజక యువత ప్రత్యేకంగా దృష్టి సారించి చైతన్యవంతులవ్వాలి. రజకులకు అడుగడునా అటంకాలే, అవమానాలే. సాంస్కృతికంగా, సాహిత్యపరంగా ఎప్పుడూ చిన్నచూపే. మేము లేనిదే బట్టతెల్లగుండదు. సాహిత్యపరంగా, సినిమాల్లో రజకులను ద్వంద్వార్థాలతో సంబోధిస్తూ నిజజీవితంలో, సినిమా కళా ప్రపంచంలోనూ హీనస్థితిలోనే ఉంచాయి. ఈ సమాజంలోని అగ్రకులవర్గాలు. 76 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధికి రజకులు నోచుకోలేదు. రాష్ట్రం విడిపోయిన తర్వాతనైనా రజకులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. రజకుల సంక్షేమానికి పాలకులు ఎలాంటి అభివృద్ధి పథకాలు ప్రత్యేకంగా అందించడం లేదు. ఏదో ఇతోధికంగా చేసే కార్యక్రమాలే తప్ప, ప్రత్యేక కార్యచరణ ఏమి లేదంటే అతిశయోక్తి కాదు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలల్లో సంపన్నులకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి తప్ప క్రింది స్థాయి ప్రజల చెంతకు చేరడంలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రజల జీవితాలలో వెలుగు నింపేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. భారత దేశంలో ఇప్పటికే సుమారు16 రాష్ట్రాలో ఎస్సీ జాబితాలో రజకులు ఉన్నారు. ఒకే. జాతి, ఒకే వృత్తి చేసుకుంటున్న వారిని భారత రాజ్యాంగ సూత్రాల ప్రకారం ఒకే కేటగిరీలో చేర్చాలని ఉన్నప్పటికీ అప్పటి పాలకవర్గాలు విస్మరించాయి. ఇప్పటి ఏలికలు ఎలాగూ పట్టించుకోవడం లేదు. ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో రజకులను చేర్చి వారి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయాలి. లేదా వారికి రక్షణ చట్టం ఉన్నా కల్పించాలి. రజకులు కష్టానష్టాలకు గురవుతూ ఈ వృత్తిని వదులుకుంటే తప్ప మంచి భవిష్యత్తు లేదనే నిర్ణయానికి చాలా మంది వచ్చారు. రజక వృత్తిని వదులుకుని పాచిపనిచేసుకుంటూ, వాచ్‌మెన్‌గా ఉంటూ, కూలీలుగా మారిపోతున్నారనేది అందరికీ తెలిసిందే. గత పాలక వర్గాలు రజకుల కోసం ఫెడరేషన్ ఉన్న, అక్కడ తగిన బడ్జెట్ లేక, చాలీచాలని ప్రభుత్వ పథకాలు అందీ అందక, రుణాలకు బ్యాంకులు సహకరించక నానా తిప్పలు పడుతూ వీళ్ళు కాళ్ల అరిగేలా తిరుగుతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ విషయానికొస్తే దాదావు చెరువులన్నీ



కబ్జాలకు గురైనాయి. రజకులు మూసీనది మురుగుపై ఆధారపడుతున్నారు. వీటిలో బట్టలు ఉతికినందుకు రజకులకు చర్మ వ్యాధులు, అంటు రోగాలు, క్యాన్సర్ లాంటి రోగాలు వ్యాపిస్తున్నాయి. గ్రేటర్లో చేసే మోసాలను చూస్తే, ప్రభుత్వ భూమిలో దోబీ ఘాట్లను నిర్మించుకొని కొన్ని సంఘాలే మాఫియాలాగా– తెలంగాణలో ఉన్న తెలంగాణ రజకులను ఉతకనీయకుండా పెత్తనం చేస్తున్నాయి. వాటిలో రజకులు ఉతకాలంటే సంవత్సరానికి రూ. 50 వేల నుంచి లక్ష రూపాయలు ఇవ్వాల్సిందే. గ్రేటర్లో ఈ దందా ఎప్పటి నుంచో జరుగుతున్నది. గతంలో సీమాంధ్ర సంఘ నాయకులు, చిట్టీల దందా చేస్తూ ఆరచాకాన్ని సృష్టించారు. అదే తీరుగా తెలంగాణ రజక సంఘాలు కూడా అదే తంతుగా మారింది. దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని తెలంగాణ రజకులు కోరుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన రజకులు ప్రభుత్వం ఇచ్చిన భూమికదా, ప్రభుత్వ బడ్జెట్లోనే దోబిగాట్లు నిర్మించారు కదా అని ప్రశ్నిస్తే, ఆ సంఘనాయకులు వారిపై దాడులు, సంఘ బహిష్కరణ చేస్తూ, నీ దిక్కున్నచోట చెప్పుకోపో అని హెచ్చరిస్తున్న దుస్థితి క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నది. ఇలాంటి సంఘటనలు గ్రేటర్లో ఎన్నో జరుగుతున్నా సీమాంధ్రపాలనలో చర్యలు తీసుకోలేదు. ఇలాంటి సంఘాలు ప్రతి రజకుని దగ్గర నెలకు రూ.500 నుంచి రూ.1000 వసూలు చేస్తున్నాయి. ఆడిటింగ్ లేని, రిజిస్ట్రేషన్లేని సంఘాలు గల్లీకి ఒకటి తయారై ఇష్టం వచ్చినట్లుగా రజకులను మోసం చేస్తున్నాయి. ఉపాధి లేక జీవనం గడ్డుపరిస్థితులలో గడువుతున్న రజకులను. కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గ్రేటర్ హైదరాబాద్లో కొన్ని సంఘాలు తమ ఆధీనంలో దోబిఘాట్లను ఉంచుకొని, తమకు చెందిన వారినే వాటిలో ఉతకనిస్తూ బయటి వారినిరానివ్వకుండా చూస్తున్నాయి. తమ ఆధీనంలో ప్రభుత్వ భూమిని పెట్టుకొని అక్రమ కట్టడాలు, ఇండ్లను నిర్మాణాల కోసం అక్రమించుకుంటున్నారు. అధికారులు, సంఘాల నాయకులు కుమ్మకై భూములు ద్వారాలకు సరూర్‌నగర్, సైదాబాద్... జూబ్లీహిల్స్. మహీంద్రా హిల్స్ ఇలా నగరంలో ఉన్న దోబీఘాట్ లను అనేకంగా ఆదిపత్య ధోరణితో కాజేశారని ఆరోపణలు వస్తున్నాయి. సీమాంధ్ర ప్రభుత్వంలో కొంత మంది దళారులు దోబిఘాట్ భూముల కబ్జాలకు పాల్పడ్డారు. ఈ సీమాంధ్ర సంఘాల కబంధ హస్తలలో ఉన్న దోబిఘాట్ల పై ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపి సమగ్రమైన విచారణ జరిపించి, వాటిని ప్రభుత్వమే నిర్మించి (ప్రభుత్వ దోబీఘాట్) లేదా (రజక దోబీ ఘాటు) పేరుతో నామకరణం చేయాలి. రజకులందరికీ వాటిలో ఉతుక్కునే సౌకర్యం కల్పించాలి. అంతే కాకుండా ఇతర గ్రామాల నుండి, ఇతర పట్టణాల నుండి వచ్చే వారికి అందులో అవకాశం కల్పించాలని, వాటిని ఏ ఒక్క సంఘం ఆధీనంలో లేకుండా చూడాలని, తెలంగాణ రజకులకు న్యాయం చేకూర్చాలని, వాటిని కలెక్టర్, ఎమ్మార్వో. ఆర్ డి ఓ పర్యవేక్షణలో ఉంచాలని రజకులు కోరుతున్నారు. వాటిని నియోజకవర్గ ఎం.పి, ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ల ఆధీనంలో ఉండేలా చూడాలని రజక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దోబిఘాటపై ప్రతి రజకునికి హక్కు ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రజక మహిళలపై అత్యాచారాలు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి. అదే విధంగా మహిళల చేయూత కోసం బ్యాంకుల ద్వారా వారికి డ్రైక్లినింగ్ షావులకు, ఫుట్‌పాత్‌లపై జిహెచ్ఎంసి ఇస్త్రి డబ్బాలకు ఏర్పాటు కొరకై పర్మిషన్లు కేటాయించాలి. చిన్న పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు సమకూర్చాలి. గ్రేటర్లో పుట్పాత్లపై, కాలనీలలో ఇస్త్రి డబ్బాలు పెట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని రజకులు కోరుతున్నారు. రజక ఫెడరేషన్లలకు రూ. కనీసం 2000 కోట్ల రూపాయల బడ్జెటు కేటాయించాలని కోరుతున్నారు. గ్రేటర్ మున్సిపాల్టీలలో ఆధునికమైన పద్ధతులలో ఉతకడానికి యంత్రాలను ప్రభుత్వం ఇవ్వాలి. రజకులు తమకు కేటాయించిన భూములలోనే ఆ యంత్రాలను ఏర్పాటు చేసుకుంటారు. దీనితో మూసినదిలో ఉతకడంవల్ల అనారోగ్యం పాలు కాకుండా రజకులకు పాలకులు మేలు చేస్తారనే ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగాలలో రజకులకు కోటాల వారీగా నోటిఫికేషన్ విడుదల చేయాలి. తద్వారా రజకులు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతారు. సమాజంలో రజకుల జనాభా అధికంగా ఉన్నప్పటికీ నిరక్షరాస్యత దాదావు అంతే. మొత్తంలో ఉన్నది. అందుకు కారణం ప్రభుత్వాల అసమర్థ పాలననే. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా రజక విద్యార్థులకు ప్రభుత్వ ఆధీనంలో వసతి గృహాలు.. ఏర్పాటు చేసి, రజక విద్యార్థులు సమాజంలో పోటీపడే విధంగా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించాలని రజకులు కోరుకుంటున్నారు. రజకులను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చాలని సుమారు 75 సంవత్సరాలుగా డిమాండ్.. చేస్తున్నప్పటికీ సీమాంధ్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అందుకే తెలంగాణ ఉద్యమంలో అలుపెరగకుండా తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు తమ ప్రాణాలు సైతం ముందు పెట్టి రజకులు ముందుకు నడిచారు. ఈ బంగారు తెలంగాణ తల్లి ఒడిలోనైనా రజకులకు ఆత్మాభిమానం, సమానత్వం, ఆత్మగౌరవం, సమాన హక్కు దొరుకుతాయని రజక ప్రజలు ఆశిస్తున్నారు. రజకులకు కావాల్సిన మూడు ఎకరాలు పొలం, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా, గ్రేటర్ హైదరాబాద్లో రజక సంక్షేమ విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ భవనం, హాస్టల్, వగైనా సమకూర్చాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతీసుకొని రజకులకు మేలు జరిగేలా చూడాలని యావత్ రజక సమాజం అభ్యర్థిస్తున్నది. గత ప్రభుత్వంలో కుటీర రాజకీయాలే తప్ప రజకులకు ఓరగలేదని నగ్నసత్యం.
లి రజకులకు ఇప్పటికీ నేటి సమాజంలో రజకుల సేవా గుణం గమనించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంది. ఇక రజకులు సమాజానికి తమ వృత్తి ద్వారా అపారమైన సేవలు అందించారు. బట్టలు శుభ్రంగా ఉంచడం ద్వారా వారు వ్యక్తుల ఆరోగ్యంపై అనుకూల ప్రభావం చూపించారు. రజకులు తమ సర్వీసులు మాత్రమే కాకుండా, సమాజానికి సేవా పరమైన ఆలోచనలతో కూడిన సహకారం అందిస్తున్నారు. ఆధునిక కాలంలో వాషింగ్ మెషిన్లు, డ్రై క్లీనింగ్ సెంటర్లు వంటి సాంకేతికత రాకతో రజకుల వృత్తి పై పెద్ద ప్రాముఖ్యతను కోల్పోయింది. అయినప్పటికీ, పట్టణాలు, గ్రామాల్లో ఇంకా అనేక మంది వారి సేవలపై ఆధారపడుతున్నారు.

### వారు ఎదుర్కొంటున్న సమస్యలు

**ఆర్థిక స్థితి**

రజకుల సమాజం సాంప్రదాయక వృత్తిపై ఆధారపడటం వల్ల ఆధునిక పోటీతో పోరాడలేకపోతున్నారు. తగిన ఆదాయం లభించకపోవడం వారి జీవన ప్రమాణాలను తగ్గిస్తోంది.

**శిక్షణ కొరత**

నవీన సాంకేతిక పరిజ్ఞానానికి తగిన శిక్షణ అందకపోవడం వలన, వారు సమాజంలో ఉన్నత స్థానాలు పొందలేకపోతున్నారు.

**విద్య కొరత**

వారికి తగిన విద్య అవకాశాలు లేకపోవడం వారి జీవిత ప్రమాణాలను మరింత ఇబ్బందుల పరిసరాల్లో నెట్టుతోంది.

**ప్రభుత్వ సహాయాల కొరత**

రజకులు పేదల వర్గంగా గుర్తింపునకు వచ్చినప్పటికీ, వారికి ప్రత్యేకమైన ఉపశమనం, ప్రభుత్వ పథకాలు పూర్తిగా అందకపోవడం ప్రధాన సమస్యగా ఉంది.

**అభివృద్ధి లక్ష్యాలు**

తెలుగు రాష్ట్రాల్లో రజకుల అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది. వాటిలో కొన్ని ముఖ్యమైనవి:

**సాంప్రదాయక వృత్తికి పునరుజ్జీవం**

రజకుల సాంప్రదాయక వృత్తిని ఆధునిక పరిజ్ఞానం కలిపి కొత్త అవకాశాలను సృష్టించాలి.

**విద్యా అవకాశాలు**

వారికి ప్రత్యేక విద్యా సంస్థలు, స్కాలర్‌షిప్‌లు అందించాలి.

**ప్రభుత్వ పథకాలు**

ప్రత్యేక రిజర్వేషన్లు, ఉపాధి హామీ పథకాలు వారికి అందేలా చూడాలి.

**ఆర్థిక సహాయం**

బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు ఇవ్వడం ద్వారా



వారు చిన్న వ్యాపారాలను ప్రారంభించగలరు.

**సామాజిక గుర్తింపు**

రజకుల సేవల ప్రాముఖ్యతను సమాజంలో తెలియజేయడం, వారికి గౌరవం కల్పించడం అత్యవసరం.

రజకుల జీవితం, వారి సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలను గురించి సమగ్రంగా అధ్యయనం చేసి, అవసరమైన మార్గాలను అనుసరించడం సమాజ కర్తవ్యం. ప్రతి వర్గ అభివృద్ధితోనే సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుంది.

- రాష్ట్రవ్యాప్తంగా ప్రతి చెరువు ఉన్న దగ్గర కొంత స్థలం ప్రభుత్వం సేకరించి... ఒక ధోబిఘాట్, ఒక షెడ్ వేసి... వాటికి సోలార్ వసతి కల్పించాలని వినతి.
- గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మారుతున్న సమయంలో రజకులను అభివృద్ధి పథంలో నడిపించడానికి కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న అభివృద్ధి లో భాగంగా దోబిగాట్లను సుందరీ కరణ గా చేయడానికి కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తున్నది. మహానగరంలో రజకులు ధోబీఘాట్లపై ఆధారపడ్డ ఉంటున్నారు కాబట్టి వారిని చిన్న తరహా పరిశ్రమలలో ముందుకు తీసుకురావడానికి మంచి నిర్ణయం తీసుకుంది కాంగ్రెస్ పార్టీ.
- ఆధునీకరణ ధోబీఘాట్లకి కావలసిన వసతులు మూసి పక్కన ధోబీఘాట్లను ఆధునీకరణ చేయడానికి అక్కడే ఒక కమిటీ హాల్ నిర్మించి సుమారు పదివేల స్క్వేర్ ఫీట్లు గల హాలు నిర్మిస్తే అందులో బట్టలు ఉతకడానికి గల యంత్రాలు, ఆరబెట్టడానికి డ్రాయర్, మంచినీటి సౌకర్యం కల్పిస్తే ఉతికిన తర్వాత మంచినీళ్ళల్లో బట్టలు రిఫ్రెష్. చేయడానికి వారికి వసతి కల్పించాలి.
- అలాగే బట్టలు ఉడకబెట్టడానికి స్టీమ్ బాయిలర్స్. లేక పతీలలు.గ్యాస్ సౌకర్యం లేదా ఆధునికమైన యంత్రాలతో కరెంటు సౌకర్యం కల్పించాలి.
- బట్టలు ఆరబెట్టుకోవడానికి వర్షాకాలంలో కూడా పదివేల స్క్వేర్ ఫీట్ గల షెడ్డు నిర్మిస్తే బాగుంటుంది.
- వారు ఉతకడానికి గల సబ్బు సోడా బొగ్గు, కెమికల్స్ సబ్సిడీ ద్వారా ప్రభుత్వం కల్పిస్తే వారికి ఉపయోగపడుతుంది. దాంతోపాటు, డ్రై క్లీనింగ్ షాప్ పెట్టుకునే గల ప్రభుత్వం ఒక జీవో తీసుకొని వస్తే అక్కడ అమ్ముకోవడానికి, ఉపాధి రంగం కోసం సారీ రూలింగ్ చేసుకోవడానికి రోలర్స్ గంజి పంప్స్, ఇస్త్రీ పెట్టెలు, మేజులు, బట్టలు వేసుకోవడానికి గంగాళాలు, ఉడకబెట్టడానికి డ్రమ్స్, బకెట్లు, బట్టలు ఉతకడానికి వాషింగ్ మిషన్లు, కొత్తగా వచ్చే ఐరన్లు అంటే సూటు బూటు ఇస్త్రీ చేసే నూతనమైన ఆవిరితో వచ్చే ఇస్త్రీ పెట్టెలు, ఉపాధి కల్పిస్తే రజక జాతీయ ముందుకు పోవడానికి ఆస్కారం ఉంటుంది.
- తెలంగాణ ప్రభుత్వం సర్కారీ దవఖానాల్లో ఉండే ధోబి కాంట్రాక్టులు, ఉద్యోగాలు, సాంఘిక సంక్షేమ శాఖలో ప్రతి హాస్టల్లో ఒక ధోబీ పోస్టును ఏర్పాటు గురుకులాల్లో ధోబి పోస్టులను ఏర్పాటు తోపాటు వీరిని ఇక్కడైతే ధోబీ పోస్టు అవసరం ఉంటుందో ప్రభుత్వం వీరికి ఉపాధి కల్పించినట్టు అవుతుంది.
- ప్రతి మండలం కేంద్రంలో ప్రభుత్వ కాంప్లెక్స్ లలో వీరికి ఒక షెటరు 10×20 సైజు గల షట్టర్ ఇస్తే బాగుంటుంది.
- అలాగే ఏ ధోబిఘాట్లలో హైదరాబాదు నగరంలో ఉన్న అక్కడ కాంప్లెక్స్ కూడా కడితే అక్కడ ఉపాధి దొరుకుతుంది.డబల్ బెడ్ రూమ్ పేదలకు ఇచ్చిన దగ్గర వారికి 10/20 గల దుకాణాలను కేటాయించాలి.
- హైదరాబాద్ నడిబొడ్డున హుస్సేన్ సాగర్ ఆనుకొని కొన్ని ధోబిఘాట్లలో రజక విద్యార్థుల కొరకై హాస్టల్ వసతి ఐఏఎస్లు ఐపీఎస్ గ్రూప్ 1 గ్రూప్ 2 రాయడానికి అశోక్ నగర్ గల ధోబీఘాట్లలో 1000 గజాలలో చదువుకోడానికి ఆధునికమైన బిల్డింగ్ ఏర్పాటుతో పాటు ఒక గ్రంథాలయాన్ని అందులో ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో రజక విద్యార్థులు విద్యార్థినీలు ఐఏఎస్ ఐపీఎస్ . గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, ఆఖరికి అటెండర్ పోస్టులు, అవుతారని ప్రభుత్వాన్ని ఆశిస్తున్నాం.
- అలాగే రజకులకు ఆధునికమైన విజ్ఞానాన్ని కొరకై ప్రత్యేకంగా వారికి ఉపాధి లభించడానికి కొంత శిక్షణ తరగతులను కూడా పెట్టాల్సిన అవసరం ఉంది.
- రజకుల జీవితాలు బాగుపడాలంటే ప్రత్యేకమైన ఇండస్ట్రీ పాలసీలో వారిని కూడా కోటి రూపాయల వరకు ఇండస్ట్రీ పెట్టుకునే వారికి సబ్సిడీ ద్వారా ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. రజకులకు స్మాల్ కేల్ ఇండస్ట్రీలో సబ్బు .సోడా. వాషింగ్ పౌడర్ ఇతర చిన్న తరహా కుటీర పరిశ్రమలు అవకాశం కల్పించాలి.
- అలాగే మూసి పారి ఒక ప్రాంతాల్లో ఉతుకుతున్న వారికి ఆరోగ్యశ్రీ తో పాటు వారికి మెడికల్ బీమా సౌకర్యం కూడా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.
- ప్రభుత్వం ఆ సంఘాల ద్వారా మూసిలో బట్టలు ఉతికే రజకులకు చర్మవాదులు ఎక్కువ వస్తున్న తరుణంలో తలపైకి గుడ్డ, కాళ్లకు బూట్లు చేతులకు గ్లౌజులు వారి రక్షణ కొరకై ప్రభుత్వం సహకారం చేయాల్సిన అవసరం ఉంది.
- ఇక వారి వృత్తిరీత్యా వారి భగవంతుడు మడేలు వీరన్న, ఈరమ్మ వారు నమ్ముకుంటున్నారు. ఆ ధోబీఘాట్లలో వారి నమ్మకమైన దేవుణ్ణి ప్రభుత్వం ఆ ఏర్పాటు కూడా చేయాల్సిన అవసరం ఉంది. అలాగే రజక వృత్తి చేసి 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రత్యేకమైన పింఛన్లు, మహిళలకు స్మాల్ కేల్ ఇండస్ట్రీస్ కు ఉపాధి కొరకై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
- రాష్ట్రవ్యాప్తంగా ధోబీఘాట్ల వద్ద కరెంటు సోలార్ వసతి 100% సబ్సిడీతో బోరు వాటర్ క్లీనింగ్ చేసే మంచినీటిగా మార్చే యంత్రం ధోబీఘాట్లలో నిర్మించాలి
- బట్టలు ఉతికిన మురికి నీరు మళ్లీ మూసిలో కలవకుండా రీసైక్లింగ్ చేసే విధంగా ధోబీఘాట్ల నిర్మాణాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకమైన ఏర్పాట్లను రజకులకు ఇస్తే వారు ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ దోహతపడుతుంది.
- కాంగ్రెస్ పార్టీకి వారు నిబద్ధతగా రేపు వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 150 డివిజన్లలో వారికి అండగా నిలుస్తారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేస్తారు.
- అలాగే గ్రామాలలో కూడా ప్రతి ధోబీఘాటికి రెండు నుంచి మూడు ఎకరాల భూమిని కేటాయిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విజ్ఞప్తి చేస్తున్నాము.

హైదరాబాద్ నగరంలో మూసీ దెవలప్మెంట్లో దోబీ ఘాట్లు అభివృద్ధి – రజకుల అభివృద్ధికి మార్గదర్శకాలు హైదరాబాద్ నగరానికి మూసీ నది ఒక ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది. గతంలో ఈ నది పక్కన ఏర్పాటు చేసిన దోబీ ఘాట్లు అనేక రజకుల (ధోబీల) జీవితాలకు ఆదరణగా నిలిచాయి. రజకులు ఈ ప్రాంతాల్లో తమ వృత్తి పనులను సులభతరం చేసుకునే ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే, నగర అభివృద్ధి, పారిశ్రామికీకరణ, పెరుగుతున్న జనాభాతో, ఈ దోబీ ఘాట్ల పరిస్థితి దారుణంగా మారింది. అందువల్ల, మూసీ దెవలప్మెంట్లో దోబీ ఘాట్లను ఆధునీకరించడం, రజకుల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడం చాలా ముఖ్యమైంది.

### ప్రస్తుత పరిస్థితి

1. నది కాలుష్యం: మూసీ నది అధిక కాలుష్యానికి గురవుతోంది. రసాయనాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మరియు మునిసిపల్ కాలువల ద్వారా కలుషితమవుతున్న నీరు, రజకుల పనిలో అవరోధం కలిగిస్తోంది.
2. అసమర్థమైన వసతులు: ప్రస్తుత దోబీ ఘాట్లు సాంకేతికతల లోపం, తగిన మంచినీటి సరఫరా లేకపోవడం, సరైన నీటి పారుదల వ్యవస్థ లేకపోవడం వంటి సమస్యలతో వ్యాపారానికి అనుకూలంగా లేవు.
3. ఆర్థిక ఇబ్బందులు: రజకులు చాలా మంది ఆర్థికపరంగా నష్టపోతున్నారు. పాత పద్ధతులు, తక్కువ ఆదాయ వనరుల కారణంగా వారి జీవితాలు స్థిరంగా లేవు.
4. వసతి లోపం: సరైన పని చేసే ప్రదేశం లేకపోవడం, రజకుల కుటుంబాలకు తగిన జీవన వాతావరణం లేకపోవడం.

**భవిష్యత్తులో దోబీ ఘాట్ల అభివృద్ధి పథకం:**

**1. సాంకేతిక ఆధునీకరణ:**

**ఆధునిక వసతుల ఏర్పాటు:**

ప్రతి ఘాట్లో వాషింగ్ మిషన్లు, డ్రైయింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలి.వాతావరణం అనుకూలంగా ఉండే దోబీ షెడ్లు నిర్మించాలి.

**సహకార సంఘాలు:**

రజకులకు తక్కువ వడ్డీ రుణాలు అందించడానికి సహకార సంఘాలను ప్రోత్సహించాలి.

**విద్యా కార్యక్రమాలు:**

రజకులకు ఆధునిక వాషింగ్ టెక్నిక్స్, వ్యాపార నిర్వహణపై శిక్షణ ఇవ్వాలి.

**నీటి నాణ్యతకు ప్రాధాన్యత:**

మూసీ నది శుద్ధీకరణ కార్యక్రమాలు చేపట్టాలి.నీటి మురికిని తొలగించడానికి సులభమైన మరియు అధునాతన నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలి.ఘాట్ల వద్ద నీటి సరఫరా క్రమబద్ధీకరణ

మిగతా10లో..

## జహీరాబాద్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 321 కేసులు పరిష్కారం...

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరికృష్ణ వెల్లడి...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ కోర్టు విభాగంలో 95 బ్యాంకు పియల్సి కేసులు, 7 సైబర్ క్రైమ్ కేసులు, ఒక పిఎల్ సి సివిల్ కేసు పరిష్కారం కాగా మొత్తంగా రూ. 77,65,135 /- వసూలు అయ్యాయని, అలాగే జూనియర్ కోర్టు విభాగంలో 6 సివిల్ కేసులు, 53 క్రిమినల్ కాంపౌండ్ కేసులు, 144 అడ్మిషన్ కేసులు,16 ఎక్సయిజ్ కేసులు పరిష్కారం అయ్యి మొత్తంగా రూ. 8,75,700/- వసూలు అయ్యాయని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె. సూరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండి పిల్లి రవి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.. సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలి..... అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మంచిర్యాల జిల్లా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.. సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజనేపుత్ర రియల్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని చున్నం బట్టి వాడలో గా సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అమ్మగా, ఆలిగా, పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై, ఈసృష్టికి మూలమై, మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై, ఆదేరువై, ఆధరణై, అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమ లో అంజనీ పుత్ర సంస్థ డైరెక్టర్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికర్తకు ఘన దినోత్సవం

### మంచిర్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**





మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని, సృష్టికి ధర్మం అమ్మ అని మహిళా శక్తి లేనిది సృష్టి లేదని మహిళలపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరిగెల పద్మ, విజయ, అరుణ, జ్యోతి, నీలిమ, పుష్ప, చైతన్య మహిళా సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక సమానత్వంతోనే మహిళల ప్రగతి

- బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**
మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగాలంటే సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటీసి కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు బెల్లంపల్లిలోని శిశు మందిర్ పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అభివృద్ధి చెందితేనే సామాజిక అసమానతలు తొలగుతాయని అన్నారు. పురుష ఆధిక్య సమాజంలో మహిళలు లైంగికంగా, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు అని తెలిపారు. సృష్టికి మూలం మహిళలు అని తెలిపారు. స్త్రీలు అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ ఉన్నత స్థానాల్లో ఉన్నారని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్, ఢిల్లీ ముఖ్యమంత్రి గుప్తా, రాష్ట్ర మంత్రి సీతక్క అనేక మంది మహిళలు రాజకీయంగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కొయ్యల ఏమాజి, పులగం తిరుపతి, రాజు లాల్ యాదవ్, కోడి రమేష్, అజ్మీరా శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్, నర్సింగ్, రాజమల్లు, ముదిమడుగుల శ్రీనివాస్ మహిళా ఉపాధ్యాయులను, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి బిజెపి మహిళా నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమల, సంగీత, శేతల్, దీపారాణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# రజకుల బతుకు చిత్రం... ఉమ్మడి రాష్ట్రంలో పంగనామాలు..

(ముందు పేజీ తరువాయి..)
చేయాలి.

**2. పర్యావరణ పరిరక్షణ:**

మూసీ నది తీర ప్రాంతాల్లో పచ్చదనం పెంచడం. నదిని రక్షించడానికి ప్రజలతో కలిసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ఘాట్ల వద్ద మురుగు నీటి పారుదల కోసం ప్రత్యేకంగా డ్రైనేజ్ సిస్టమ్ను ఏర్పాటు చేయాలి.

**3. ఆర్థిక ప్రోత్సాహం:**

రజకులకు పాఠశాలలు, హెల్త్ కేర్ సెంటర్లు వంటి అనుబంధ వసతులను అందించడం. రజక సముదాయానికి గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలను కల్పించడం.వారి సేవలకు సబ్సిడీలు లేదా ప్రభుత్వ సహాయం అందించడం.

**4. సామాజిక వసతుల మెరుగుదల:**

రజకులకు ప్రత్యేకంగా నివాస ప్రాంతాలు నిర్మించడం.పర్యాటక కేంద్రంగా దోబీ ఘాట్లను అభివృద్ధి చేసి, వారి సేవలకు విలువ పెంచడం.వారసత్వం నిలుపుకొనే విధంగా ఘాట్ల నిర్మాణాన్ని ఆకర్షణీయంగా ఉంచడం.

అభివృద్ధికి సూచనలు

**1. ప్రజా-ప్రభుత్వ భాగస్వామ్యం:**

ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు కలిసి రజకుల కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయాలి. సాంకేతికతలో భాగస్వామ్యం చేయడం ద్వారా నూతనమైన మార్గాలను అన్వేషించాలి.

**2. అవగాహన మరియు శిక్షణ:**

రజకుల పిల్లలకు విద్య, స్కిల్స్ డెవలప్మెంట్లో అవకాశాలు కల్పించడం.తమ వృత్తిని మెరుగుపరచడానికి ఉపాధి శిక్షణ ఇవ్వడం.

**3. నిత్య కృషి:**

నిత్యం దోబీ ఘాట్ల నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి. మూసీ నది పరిసర ప్రాంతాల్లో శుభ్రత కోసం స్థానిక ప్రజలను చైతన్యవంతులను చేయాలి. మూసీ డెవలప్మెంట్లో దోబీ ఘాట్ల అభివృద్ధి రజకుల జీవన ప్రమాణాలను సమూలంగా మార్చగలదు. ఆధునిక వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహం, మరియు పర్యావరణ పరిరక్షణ చర్యలతో రజకులు స్థిరమైన ఆదాయ వనరులను పొందగలరు. ఇది హైదరాబాద్ నగరానికి ఆర్థిక, పర్యావరణ, మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడుతుంది.

**4 .ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం తేది:**

05/09/2018న జీవో ఎంఎస్ నెంబరు 189 ద్వారా కొన్ని కులాలకు ఉప్పల్ భగాయత్, కొందరికి వేరు వేరు చోట్ల స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి నిర్మాణాలు కూడా చేపట్టారు. కానీ రజకులకు మేడిపల్లి మండల పరిధిలో 2 ఎకరాలు కేటాయిస్తూ జీవో జారీ చేశారు. కానీ నిర్మాణానికి ఎలాంటి నిధులు కేటాయించలేదు. మేడిపల్లిలో కాకుండా ఉప్పల్ బగాయతులో రెండు ఎకరాలు ఇస్తే రజకులు లబ్ధి పొందుతారు. అలాగే మూసికి ఆనుకుని ఉన్న ఉప్పల్ బాగా ఎత్తు గానీ లేదా ముసరాంబాగ్ మూసికి ఆనుకొని ఉన్న మోడల్ దోబీగాట్ల నిర్మాణం చేస్తే రజకులకు సహకారం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి. పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్. మల్లు రవి పార్లమెంట్ సభ్యుడు గారికి. విజ్ఞప్తి చేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతారని ఆశిద్దాం.



ఇట్లు.
**మన్నరం నాగరాజు,**
రాష్ట్ర అధ్యక్షుడు,
తెలంగాణ లోక్ సత్తా పార్టీ.
95508 44433

## స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో ఘనంగామహిళా దినోత్సవ వేడుకలు..

### కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి





కరీంనగర్ వెలుతురు మార్చి 08:
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని డాటా ప్రో కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పి ఎం కె కె స్కిల్ డెవలప్మెంట్ ) కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి మాట్లాడుతూ పురుషులతో సమానంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళల హక్కుల కోసం, చట్టసభల్లో మహిళలకు అవకాశాలు కల్పించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగు పూర్తిచేసిన అభ్యర్థులకు, ఇతర కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసి చేసిన వారికి బండారి గాయత్రి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో డాటా ప్రో కరీంనగర్ సెంటర్ నిర్వాహకులు నిరంజన్ , హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి నాయకులు తోట సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా ఉద్యోగులకు సన్మానం..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రి దేవి ఆధ్వర్యంలో కరీంనగర్ నగర పాలక సంస్థ మహిళా ఉద్యోగులను సత్కరించి, వారితో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , బీజేపీ మహిళా నాయకురాలు కాసర్ల లక్ష్మి, కన్నాంబ తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు..

**జహీరాబాద్ వెలుతురు మార్చి 08:**
పట్టణంలోని MLA క్యాంప్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిపారు. ఈ వేడుకలను నామా సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నామ స్రవంతి – రవి కిరణ్ దంపతులు కేక్ కట్ చేసి, మహిళల నాయకులకు సన్మానించి జ్ఞాపికలను అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నామ రవి కిరణ్ మాట్లాడుతూ మహిళల హక్కులు, అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు గురించి ప్రస్తావించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్






పాలనలో మహిళల కోసం అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, న్యూట్రిషన్ కిట్లు, సున్నా వడ్డీకే రుణాలు వంటి పథకాల గురించి వివరించారు.ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన మహాలక్ష్మి, గృహజ్యోతి, సున్నా వడ్డీకే రుణాలు, విద్యార్థినులకు స్కూటీలు వంటి వాగ్దానాలను ప్రతిఒక్క మహిళకు న్యాయంగా అందించాలని కోరారు. ప్రభుత్వాలు మారినా మహిళా సంక్షేమ పథకాల్లో కోతలు లేకుండా వాటిని పూర్తిగా అమలు చేయడం అత్యంత కీలకం అని ఆయన అన్నారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందుండే శక్తిగా మారాలి. కుటుంబమే కాదు, సమాజ అభివృద్ధిలోనూ మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి ఆర్థిక స్వావలంబన, విద్యా, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేయాలి” అని అన్నారు. “ఒక మహిళ చదువుకుంటే, ఒక కుటుంబం చదువుకుంటుంది. ఒక మహిళ ఆర్థికంగా ఎదిగితే, ఒక సమాజం ఎదుగుతుంది” అనే సిద్ధాంతాన్ని ప్రభుత్వాలు గమనించి, మహిళల సాధికారతకు మరింత బలమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన మహిళల కోసం 33% రిజర్వేషన్ గురించి ప్రస్తావిస్తూ, మహిళలు రాజకీయంగా మరింతగా రాణించేందుకు ఈ రిజర్వేషన్ ఒక పెద్ద అవకాశంగా మారిందని అభిప్రాయపడ్డారు. “మహిళలు కేవలం ఓటర్లు కాదు, పాలకులుగా మారాలి. స్థానిక సంస్థల నుంచి పార్లమెంట్ వరకు మహిళలు తమ పాత్రను మరింత బలంగా పోషించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, ప్రముఖ మహిళ న్యాయవాదులు అనూష, బుజ్జమ్మ, మాజీ కౌన్సిలర్ బండి రంగమ్మ మహిళా నాయకురాలు ఉల్లిగడ్డ పద్మజ నామా సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు....

## బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**
మంచిర్యాల జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో బాలసదనం భవనం నిర్మాణానికి డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో నూతన బాల సదనం భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా బాల సదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు

### జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం శ్రీనివాస్, పి.డి. ధనలక్ష్మి లకు సంబంధించి లైంగిక వేధింపుల కేసులో తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని లోకల్ కంప్లయింట్ కమిటీ సభ్యురాలు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కేసు పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం లోకల్ కంప్లయింట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, లైంగిక వేధింపులకు సంబంధించి కమిటీ పరిధిలో ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నైతం శ్రీనివాస్, ధనలక్ష్మి కి సంబంధించిన కేసులో లోకల్ కంప్లయింట్ కమిటీ ప్రతినిధులు వారు పని చేస్తున్న ప్రదేశాలలో ప్రాథమిక విచారణ చేపట్టడం జరిగిందని, విచారణలో నమోదు చేసిన వివరాలను సమగ్రంగా పరిశీలించి తుది చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఆ విషయంలో ఆలియాభట్ చాలా బెటర్



సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.

## ఆ బాధ ఇప్పటికీ ఉంది : చిరంజీవి

నేడు మహిళ దినోత్సవం సందర్భంగా మెగా ఫ్యామిలీ అంతా ఒక్కదగ్గరే చేరింది. మెగా వుమెన్స్ పేరుతో ఒక ఇంటర్వ్యూలో విడుదల కాగా.. ఈ ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవితో పాటు అతడి అమ్మ అంజనాదేవి తమ్ముడు నాగబాబు, చెల్లెల్లు పాల్గొన్నారు. ఇందులో మెగా కుంటుంబంకి సంబంధించిన ఎన్నో విషయాలను చిరుతో పాటు అంజనాదేవి తదితరులు పంచుకున్నారు. అయితే ఈ ఇంటర్వ్యూలో చిరు మాట్లాడుతూ.. తన చెల్లి చనిపోయిన క్షణం ఇప్పటికీ గుర్తుకువస్తుందంటూ ఎమోషనల్ అయ్యాడు. అమ్మకు మేము ఐదుగురు సంతానం. అయితే మరో ముగ్గురు తోబుట్టువులు నా చిన్నతనంలోనే చనిపోయారు. నాన్న ఉద్యోగంలో బిజీగా ఉన్న సమయంలో అమ్మనే ఇంట్లో అన్ని పనులు చూసుకోవడంతో పాటు గృహిణిగా అన్ని బాధ్యతలు తన మీదే ఉండేవి. దీంతో చిన్ననాటి నుంచి తనకు సాయం చేసేవాడిని. అయితే నేను ఆరో తరగతి చదువుతున్న సమయంలో నాకు రమ అనే సోదరి ఉండేది. ఒకసారి సడన్‌గా జబ్బుపడింది. దీంతో నేను అమ్మ కలిసి తనను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాం. నాన్నకి ఈ విషయం తెలియదు. ఆసుపత్రిలో ఉండగానే రమ కన్నుమూసింది. దీంతో తనను చేతుల్లో ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్లాను. ఇంటి చుట్టుపక్కల ఉన్నవారు సాయం చేయడంతో రమ అంతక్రియలు పూర్తి చేశాం. అయితే ఈ విషయం నాన్నకి తర్వాత తెలిసింది. తాను వచ్చేవరకు అంతా అయిపోయింది. కానీ ఆ క్షణాలు నాకు ఇప్పటికీ కూడా గుర్తున్నాయి వాటికి తలచుకున్నప్పుడల్లా ఎమోషనల్ అవుతుంటా అంటూ చిరు చెప్పుకోచ్చాడు.


# ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి కేటాయిస్తున్న జాన్వీకపూర్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌థమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ - అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.




# జటాధరలో సోనాక్షి సిన్హా

తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్దమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.




# నటి రన్యారావు శరీరంపై గాయాలు






బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన నటి రన్యారావు వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతం రన్యా రావు డీఆర్ఐ కస్టడీలో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమెను విచారిస్తున్నారు. ఈ క్రమంలో నటికి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కళ్ళు వాచి, ముఖంపై గాయాలతో ఫొటో వైరల్‌గా మారింది. దీంతో కస్టడీలో ఆమెపై అధికారులు దాడి చేసి ఉంటారని చర్చ జరుగుతోంది. దీనిపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ శుక్రవారం నటి వైరల్ చిత్రంపై స్పందించింది. ఈ అంశంపై ఎవరైనా అధికారికంగా ఫిర్యాదు దాఖలు చేస్తే విచారణ చేపట్టనున్నట్లు పేర్కొంది. లేదంటే దర్యాప్తు నిర్వహించడానికి కమిషన్‌కు అధికారం లేదని పేర్కొంది. 'నటి ఒంటిపై గాయాల విషయంలో ఎవరైనా మాకు ఫిర్యాదు చేయాలి. లేదంటే మహిళా కమిషన్ దర్యాప్తు నిర్వహించడానికి అధికారం లేదు' అని కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి అన్నారు. అయితే, నటి ఒంటిపై గాయాల అంశంపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ స్పందించింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలాకాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో అవసరమైన వైద్య సాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించినట్లు చెప్పారు. రన్యా రావు దుబాయ్ నుంచి రూ.14 కోట్లకు పైగా విలువైన బంగారం స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెను అరెస్ట్ చేసిన అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఎస్) అధికారులు లావెల్లె రోడ్‌లోని ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించగా రూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు, రూ.2.67 కోట్ల నగదు పట్టుబడ్డాయి. దీంతో పట్టుబడిన మొత్తం నగదు, బంగారం విలువ 17.29 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. విచారణలో భాగంగా రన్యారావు కీలక విషయాలు వెల్లడించింది. తాను దుబాయ్ నుంచి 17 బంగారు కడ్డీలను తీసుకుని వచ్చినట్టు ఆమె రెవెన్యూ అధికారులకు తెలిపింది. తాను దుబాయే కాక మధ్య ప్రాచ్య, యూరప్, అమెరికా, సౌదీ అరేబియా దేశాలు పర్యటించినట్టు తెలిపింది. ఈ ప్రయాణాల కారణంగా ప్రస్తుతం అలసిపోయానని, తనకు కొంత విశ్రాంతి కావాలని ఆమె కోరింది. తన తండ్రి కేఎస్ హెగ్డేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అని, తన భర్త జతీన్ హుక్కేరి ఆర్కిటెక్ట్ అని వివరించింది. తన విచారణ అంతా సక్రమంగానే సాగుతున్నదని, ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగానే తాను ఈ ప్రకటన ఇస్తున్నానని తెలిపింది.

# సినిమాలకు రాకపోయి ఉంటే.. రాజకీయాల్లోకి వచ్చేవాడిని

## - కిరణ్ అబ్బవరం



తాను నటుడిని కాకపోయి ఉంటే పాలిటిక్స్‌లోకి వెళ్లేవాడినని తెలిపాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌కి సంబంధించి వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు కిరణ్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తన జీవితంలోని ఆసక్తికర విషయాలను కూడా కిరణ్ తాజాగా పంచుకున్నాడు. సినిమాలకు రాకముందు జీవితంలో ఎదోకటి పెద్దగా సాధించాలనే కోరిక ఎప్పుడు ఉండేది. అందులో భాగంగానే హీరో అవ్వాలి అనుకున్నాను. అయితే నాకు రాజకీయాలు అంటే చాలా ఇష్టం. రాయాలసీమకి చెందిన వ్యక్తిగా రాజకీయాలను చిన్ననాటి నుంచి దగ్గరిగా చూశాను. ఒకవేళ నేను సినిమా హీరో కాకపోయి ఉంటే ఖచ్చితంగా రాజకీయాల్లోకి వెళ్లేవాడిని. మంచి చెడుని పక్కనపెట్టి ప్రజలతో కలవడం నాకు ఇష్టం. దాని వల్లనే నాకు రాజకీయాలపై ఆసక్తి పెరిగింది. అలాగే భవిష్యత్తులో నేను వ్యాపార రంగంలో కూడా అడుగు పెట్టాలని ప్లాన్ చేస్తున్నాను. ప్రత్యేకంగా, రాయలసీమ స్టైల్‌లోని ఆహారాన్ని అందరికీ అందించాలని కోరుకుంటున్నా. దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పుడు చేస్తున్నాను, త్వరలోనే దాన్ని ప్రకటించనున్నాను అని కిరణ్ అబ్బవరం తెలిపారు.

# పరిస్థితుల ప్రభావం అలా తప్పదు

## విడాకులపై స్పందించిన నిహారిక

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు యాంకర్‌గా ఇండస్ట్రీకి వచ్చి ఆ తర్వాత హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది.అయితే నిహారికకి ఒక్క సినిమా కూడా మంచి హిట్ అందించలేకపోయింది. ఇక నటిగా మంచి గుర్తింపు రావడం లేదని భావించిన నిహారిక నిర్మాతగా సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ మధ్య కమిటీ కుర్రాళ్లు అనే సినిమా చేయగా, ఈ మూవీ సూపర్ హిట్ అయింది. దీంతో ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నిర్మాతగా మరి సినిమాలను కూడా నిర్మించాలని నిహారిక భావిస్తుంది. అయితే నిహారిక సినీ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి అయిన జొన్నలగడ్డ వెంకట చైతన్య అనే కుర్రాడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి పెళ్లి డెస్టినేషన్ వెడ్డింగ్ పద్దతిలో చాలా అట్టహాసంగా జరిగింది. అయితే వీరి వైవాహిక జీవితం రెండేళ్లకే ముగిసిపోయిందని చెప్పాలి. పెళ్లైన రెండు సంవత్సరాలకి విడాకులు తీసుకుని ఎవరి దారులు వారు చూసుకున్నారు. విడాకుల ప్రకటన తర్వాత వీరి విడాకులకి కారణం ఏమై ఉంటుందా అని పలువురు పలు రకాల చర్చలు జరిపారు. అయితే విడాకులు తీసుకున్న అనంతరం నిహారిక తిరిగి సినిమా ఇండస్ట్రీలో బిజీగా గడుపుతుంది. హీరోయిన్‌గా మంచి హిట్ కొట్టాలనే కసితో ఉంది. తాజాగా నిహారిక తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ అమ్మాయికైన బాధాకరమైన అనుభవం అంటూ నిహారిక స్పష్టం చేసింది. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎవరు కూడా విడాకుల గురించి ఆలోచించరు. కొన్ని సార్లు కొన్ని పరిమాణాలు వేరుగా ఉండడం, పరిస్థితులు అదుపు తప్పడం వలన కష్టమైన నిర్ణయాలు తీసుకోవల్సి ఉంటుంది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉందని నిహారిక పేర్కొంది. గతంలో చాలా సందర్భాల్లో విడాకుల గురించి స్పందించడానికి ఇష్టపడని నిహారిక ఇప్పుడు మాత్రం భిన్నంగా కామెంట్స్ చేసింది. ఇక నిహారిక వయస్సు 31 ఏళ్లు అని తెలుస్తుండగా, ఆమె త్వరలో రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది.



# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేచని ,గోపాల్ నగరం తదితర గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో గతంలో నకిలీ విత్తనాల కేసులో పట్టుబడ్డ వ్యక్తుల ఇళ్లల్లో ,ఫెర్టిలైజర్ షాప్ దుకాణాల్లో తనిఖీ చేయడం జరిగింది .ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్మడం చట్టరీత్యా నేరం .ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు నిల్వ ఉన్నట్లు సమాచారం తెలిస్తే తమకు వెంటనే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్



**కాలిఫోర్నియా,మార్చి8( వెలుతురు):**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ జాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఃసబీపూ)పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ.. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

# సాగునీటి కోసం రైతుల ఆందోళన

- మద్దతు తెలిపిన సిపిఎం కార్యాదర్శి

**కాకినాడ,మార్చి8( వెలుతురు):**

సాగునీరు సక్రమంగా అందడం లేదని తాళ్లరేవు నీటి పారుదల శాఖ ఏఈఈ కార్యాలయం వద్ద రహదారిపై రైతులు బైఠాయించి శనివారం పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. పంట పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రైతుల ఆందోళనకు మద్దతు తెలిపి ప్రభుత్వం తక్షణమే ఎద్దడి లేకుండా సాగునీటిని అందించాలని, అందుకు అధికారులు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. రాజశేఖర్, వల్లు రాజబాబు తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

# చైనా, పాక్‌ల మధ్య కుట్రపూరిత బంధం

- ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మార్చి8( వెలుతురు):**

చైనా, పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి మధ్య ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాల న్నారు. ఈమేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. 'వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే.. చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధ ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్నకొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది' అని ద్వివేది వెల్లడించారు. ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యటకం పెరిగిందన్నారు.

# అట్టహాసంగా ప్రాపర్టీషో ప్రారంభం

**నిజామాబాద్, మార్చి8( వెలుతురు):**

జిల్లా కేంద్రంలోని వేణుమాల్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి , బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం జనరల్ మేనేజర్ ఎన్. సురేందర్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కే గౌడుగు కిందకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను, బ్యాంకర్లను, బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌లను తీసుకురావడం మంచి ప్రయత్నం అని అభినందించారు. ప్రాపర్టీ షో నాలుగో ఎడిషన్ కార్యక్రమాన్ని నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తాలు ప్రశంసించారు. ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో మాజీ జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్ రావు, మాజీ మేయర్ నీతూ కిరణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సిర్ప రాజు, బీఆర్ఎస్ నాయకులు సత్య ప్రకాష్, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ముసుగులు తొలగించాలని మార్చి 10 నుండి రిలే నిరాహార దీక్షలు...

-తిమ్మాపూర్ జేఏసి కమిటీ.





**తిమ్మాపూర్ వెలుతురు మార్చి 08:**

తిమ్మాపూర్ మండల కేంద్రం లోని ఆర్ టీసి బస్టాండ్ ముందర రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్ మరియు జగ్జీవన్ రావు విగ్రహాలకున్నటువంటి ముసుగులను తొలగించి వెంటనే ఆవిష్కరణ చేయాలని కోరుతూ తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయం పక్కన ఈనెల 10 నుండి రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు జేఏసి కన్వీనర్ లు శనివారం జరిగిన సమావేశం లో పేర్కొన్నారు.గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాల విషయంలో అప్పటి ప్రభుత్వం, ఉన్నతాధికారుల మధ్య ఏర్పడ్డ సమాచారలోపం తో విగ్రహాలు ఆవిష్కరణ కు నోచుకోకుండా ఉన్నాయని జేఏసి కన్వీనర్ ల సమావేశం లో ఆవేదన వ్యక్తం చేసారు. ఆవిష్కరణ విషయం లో భేషజాలకు పోకుండా ఆవిష్కరణ కు అవకాశం ఇచ్చేలా చూడాలని, ఈ విషయంలో మండలం లోని అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. మార్చి 10 నుండి జరిగే రిలే నిరాహార దీక్షలకు భాధ్యత కలిగిన పౌరులందరూ పాల్గొనవచ్చని పేర్కొన్నారు.స్థల పరిశీలన కూడా చేసినట్లు పేర్కొన్నారు. ఇట్టి రిలే దీక్షలకు అనుమతివ్వాలని కోరుతూ స్థానిక సిఐ స్వామి కి తెలిపి,ఎస్ఐ వివేక్ కు వినతిపత్రం ఇవ్వామని, అలాగే తహసీల్దార్ విజయ్ కుమార్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలిపినట్లు జేఏసి కన్వీనర్ లు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్ తెలిపారు.ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు కనకం రాములు,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పార్లంది జలపతి,ఎంఆర్పిఎస్ అధ్యక్షులు అలువాల సంపత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,బిసి యువజన సంఘం మండల నాయకులు పొన్నం అనిల్,తాటిపల్లి సంపత్, చిలుకూరి రవి,నగునూరి బాబు, అలువాల అనిల్,సముద్రాల శ్రీనివాస్, ఎనగందుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలకమైనది

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 08**





కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్‌రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ఖాన్‌తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశ ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి రంగంలో వారి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలు సాధిస్తున్న విజయాలకు గుర్తించినిచ్చి మరింత ప్రోత్సహించాలని అన్నారు. లింగ భేదం లేకుండా అబ్బాయిలను, అమ్మాయిలను ఒకేలా చూస్తూ సమాన అవకాశాలు కల్పించాలని, తద్వారా మహిళలు ఎదగడానికి ఎక్కువ అవకాశాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఆర్థిక స్వావలంబన పొందడంలో మహిళలకు అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అని రంగాల్లో రాణించాలి

- మహిళ అభివృద్ధిపై ప్రభుత్వం కట్టుబడింది
- మంత్రి దామోదర్ రాజనర్సింహా





**హైదరాబాద్ వెలుతురు మార్చి 08:**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో ప్రైవేటు ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళాభివృద్ధి, సాధికారత కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మంత్రి స్వీట్లు పంపిణీ చేశారు. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంధం పుష్ప మన్యం కార్యదర్శి మంజుల, పార్వతి దేవి, సునీత మల్లెల, జయ శ్రీ , రాజలక్ష్మి , రాధిక, ఈశ్వరమ్మ , సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు,సలహా దారులు సంగీతపు రాజ లింగం , ప్రధాన కార్యదర్శి ఉప్పల రావు, శ్రీకాంత్ , గ్యార శ్రీనివాస్ అశోక్ గౌడ్, అజయ్ కార్తిక్,గౌతం సింగ్ ,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులో వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి

- దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్,మార్చి8( వెలుతురు):**

వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను శనివారం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కలిశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు కొండా సురేఖ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అరగంటకు పైగా తమతో చర్చించి సానుకూలంగా స్పందించారని అన్నారు. వరంగల్‌కు సంబంధించి తాము అడిగిన సమస్యలతో పాటు వరంగల్ రింగ్ రోడ్డుకు కృషి చేస్తామని అశ్విని వైష్ణవ్ స్వయంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట డివిజన్ వేరుగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదని... దానిపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా ఇక్కడి సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని గుర్తుచేశారు. ఏపీలో ఐదు డివిజన్లు ఉన్నాయని... హైదరాబాద్ తర్వాత పెద్ద మహానగరం వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వచ్చిందని తెలిపారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్‌ను ఎవరో వచ్చి తామిచ్చామని చెప్పుకుంటే పర్వాలేదన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది కానీ తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. వరంగల్‌కు ఇండస్ట్రీస్ రాలేదు రా వాల్సినటువంటి ఎయిర్‌పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్నా ఇంకా రాలేదని చెప్పారు. తమ అందరి కృషితో రైల్వే లైన్ల విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందామని అన్నారు. చాలా కాలంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో తామంతా పనిచేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌తో సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామన్నారు. వాటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. బీజేపీలో గెలిచిన కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్రం గురించి ఏం పట్టనట్టుగా ఉండటం బాధాకరమని చెప్పారు. ఇకనుంచి అయినా పార్టీలను పక్కనపెట్టి అందరం అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి పనులకు బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను అతిపెద్ద రెండో రాజధానిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయాలనుకుంటున్నారని అన్నారు. వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ కళ సాకారం అవుతున్న వేళ దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతపల్లిలో ఉన్న కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరామని చెప్పారు. వెంటనే స్పందించిన అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని మంత్రి కొండా సురేఖ అన్నారు. పాండురంగాపురం – మల్కాన్ గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పాండురంగాపురం – మల్కాన్ గిరి రైల్వే లైన్ ను సారపాక (భద్రాచలం)వరకు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కోరారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు,పెనుబల్లి నుంచి కొండపల్లి వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని లేఖలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com